


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 99 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కావలి, నెల్లూరుజిల్లా గురువారం 19 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 99 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAVALI, NELLORE DIST, THU 19 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : ,SPSR Nellore, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa, Hyderabad, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur




# విశాఖ తీరంలో నౌకాదళ విన్యాసాలు..

## ఐఎన్ఎస్ సుమేధపై రాష్ట్రపతి, సీఎం ప్రయాణం



- ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ వేడుకలకు హాజరైన ద్రౌపది ముర్ము
- వేడుకల్లో కదం తొక్కిన 71 యుద్ధ నౌకలు
- ప్రత్యేక ఆకర్షణగా 19 విదేశీ నౌకలు



పెన్ పవర్ డెస్క్:విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) వేడుకలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి. ఈ వేడుకలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో పాటు ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా నౌకాదళ సిబ్బంది నుంచి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆమె ఐఎన్ఎస్ సుమేధ యుద్ధ నౌకలో ప్రయాణించారు. రాష్ట్రపతితో పాటు గవర్నర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా పాల్గొన్నారు. సముద్ర అలలపై వరుసగా నిలిచిన యుద్ధ నౌకలను వారు వీక్షించారు.

**71 యుద్ధ నౌకల విన్యాసాలు..**

ఈ ఫ్లీట్ రివ్యూలో భారత నావికాదళ సత్తాతో పాటు ప్రపంచ దేశాల నౌకలు కూడా కదం తొక్కాయి. ఆరు వరుసల్లో మొత్తం 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. భారత నేవీకి చెందిన 45 నౌకలతో పాటు కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ మరియు పరిశోధన నౌకలు ఇందులో పాల్గొన్నాయి. రష్యా, ఆస్ట్రేలియా, యూఏఈ వంటి వివిధ దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విశాఖ సముద్ర తీరం యుద్ధ నౌకల గర్జనలు, నావికాదళ విన్యాసాలతో సందడిగా మారింది. దేశ రక్షణలో నౌకాదళం పోషిస్తున్న కీలక పాత్రను ఈ వేడుక ప్రతిబింబించింది.



### మంత్రి కాన్వాయ్‌పై దాడి...

## బాల్క సుమన్ అరెస్టు

- క్యాతనపల్లిలోని నివాసంలో సుమన్‌ను అరెస్టు చేసిన పోలీసులు
- అడ్డుకునే ప్రయత్నం చేసిన కార్యకర్తలపై లాఠీఛార్జ్
- కాన్వాయ్‌పై దాడి కేసులో ఏ1గా బాల్క సుమన్

పెన్ పవర్ డెస్క్:తెలంగాణ రాష్ట్ర మంత్రి వివేక్ కాన్వాయ్‌పై దాడి కేసులో బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

- మిగతా 2లో...


## కల్తీ నెయ్యి అంశంపై చర్చకు సిద్ధం... ఆధారాలు ఉంటే అసెంబ్లీలో చర్చకు రండి

- రసాయనాలతో నెయ్యి తయారు చేశారని సిట్ రిపోర్ట్ ఇచ్చిందన్న అనిత
- పింక్ డైమండ్ పేరుతో గతంలో సభా సమయం వృథా చేశారని మండిపాటు
- సాక్షిలో రాసే విషయాలనే వైసీపీ నేతలు మాట్లాడుతుంటారని ఎద్దేవా

- మిగతా 2లో...



పెన్ పవర్ డెస్క్:తిరుమల లడ్డూలోని కల్తీ నెయ్యి వ్యవహారంపై సభలో చర్చించాలని వైసీపీ పట్టుబడుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో హోం మంత్రి అనిత మాట్లాడుతూ కల్తీ నెయ్యి వ్యవహారంపై అసెంబ్లీలో చర్చకు తాము సిద్ధమని అన్నారు. చర్చకు ఆధారాలతో రావాలని వైసీపీకి సవాల్ విసిరారు. ప్రజాహితం కోసం ఎలాంటి చర్చలకైనా తాము సిద్ధమని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ ఆమె ఈ మేరకు సవాల్ విసిరారు.




### చైనా రోబో డాగ్ కొని తామే అభివృద్ధి చేశామని ప్రచారం..

## ఏఐ సదస్సులో యూనివర్సిటీ చీటింగ్

- సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ కావడంతో బయటపడ్డ మోసం
- గల్గోటియాస్ యూనివర్సిటీని సదస్సు నుంచి బహిష్కరించిన నిర్వాహకులు
- విద్యార్థుల పరిశోధనల కోసమే వాడుతున్నట్లు వర్సిటీ వివరణ

- మిగతా 2లో...

## మేం కూడా లడ్డూపై చర్చిద్దామనే కోరుతున్నాం

- తిరుమల లడ్డూపై శాసనమండలిలో చర్చించాలన్న బొత్స సత్యనారాయణ
- ఇందాపూర్, హెరిటేజ్‌పై చర్చించాల్సిందే అని డిమాండ్
- వాస్తవాలను తేల్చడానికి చర్చకు రావాలన్న బొత్స

2లో...



## నేను భారత్‌కు వస్తానో, రానో తెలియదు.. ఎందుకంటే!

### బాంబే హైకోర్టుకు తెలిపిన విజయ్ మాల్యా

- బ్రిటన్ దాటి రాకుండా చట్టపరమైన ఆంక్షలు ఉన్నట్లు వెల్లడి
- ఎప్పుడు తిరిగి వస్తానో తెలియదన్న విజయ్ మాల్యా
- మాల్యా తరఫున స్టేట్‌మెంట్ సమర్పించిన న్యాయవాది అమిత్ దేశాయ్



పెన్ పవర్ డెస్క్:భారతీయ బ్యాంకులకు వేల కోట్ల రూపాయలు ఎగ్గొట్టి లండన్ పారిపోయిన వ్యాపారవేత్త విజయ్ మాల్యా తాను భారత్‌కు తిరిగి రాలేనని బాంబే

- మిగతా 2లో...

## ఆ ఒక్కటి తప్ప... జైలు జీవితం బాగా ఎంజాయ్ చేశాను



- బెయిల్ పై జైలు నుంచి విడుదలైన అంబటి రాంబాబు
- జైలులో బాత్రూంలో జారిపడటం మినహా తనకు ఎలాంటి ఇబ్బంది కలగలేదని వ్యాఖ్య
- తనను చంద్రబాబు, లోకేశ్ టార్గెట్ చేశారని తీవ్ర ఆరోపణలు
- కూటమి ప్రభుత్వంపై పోరాటం ఆగదని స్పష్టీకరణ

పెన్ పవర్ డెస్క్:రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి 18 రోజుల తర్వాత బెయిల్‌పై విడుదలైన వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జైలు జీవితం తనలో మరింత పట్టుదలను నింపిందని, దాన్ని తాను శిక్షగా కాకుండా ఒక శిక్షణగా భావించానని అన్నారు.

- మిగతా 2లో...



## రాష్ట్రంలోని రైతు సోదరులకు శుభవార్త!

- రాష్ట్రవ్యాప్తంగా శనగల కొనుగోళ్ల ప్రారంభం
- 94,500 మెట్రిక్ టన్నుల శనగల సేకరణకు నిర్ణయం
- రైతు సేవా కేంద్రాల ద్వారా పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ
- కొనుగోలు చేసిన 15 రోజుల్లోనే రైతు ఖాతాల్లోకి నగదు జమ

- మిగతా 2లో...

## దేశ భద్రతకు రాహుల్ అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి

- దేశ వ్యతిరేక శక్తులతో సంబంధాలు పెట్టుకున్నారని ఆరోపణ
- రాహుల్ లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలన్న నిషికాంత్ దూబే
- ఆయనపై జీవితకాల నిషేధం విధించాలని డిమాండ్

- మిగతా 2లో...



# భారత్‌కు ఇది చరిత్రాత్మక సమయం

- భారత్ ఒక గొప్ప సాంకేతిక పరివర్తన దశలో ఉందన్న సుందర్ పిచాయ్
- దేశ భవిష్యత్తును ఏఐ నిర్దేశించబోతోందని ఉద్ఘాటన
- ప్రధాని మోదీతో భేటీ, ఏఐపై సహకారానికి చర్చలు
- గూగుల్ జెమినైకి భారత్ అతిపెద్ద మార్కెట్లలో ఒకటి అని వెల్లడి
- అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌తో కలిసి విద్యార్థులకు కోడింగ్, రోబోటిక్స్



పెన్ పవర్ డెస్క్:భారతదేశం ఒక గొప్ప సాంకేతిక పరివర్తనకు నాంది పలుకుతోందని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కీలక పాత్ర పోషించనుందని ఆల్ఫాబెట్, గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ అన్నారు. ప్రస్తుత దశను పరివర్తన సమయంగా ఆయన అభివర్ణించారు. బుధవారం ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, "ఇది టెక్నాలజీ, ఆవిష్కరణలు, మరియు ఏఐ విస్తృత వినియోగంతో నడిచే ఒక దశాబ్ద కాలపు మార్పుకు నాందిలా అనిపిస్తోంది" అని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా లబ్ధి పొందేందుకు భారతదేశం ప్రత్యేకమైన స్థితిలో ఉందని,

- మిగతా 2లో...

# ముక్కుపచ్చలారని పసిబిడ్డపై గంజాయి మత్తులో జరిగిన పైశాచికం ఇది

- మదనపల్లిలో బాలికపై జరిగిన అఘాయిత్యంపై వైఎస్ షర్మిల తీవ్ర విచారం
- గంజాయి మత్తులోనే ఈ దారుణం జరిగిందని ఆరోపణ
- డ్రగ్స్‌ను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శ
- గంజాయిపై ఉక్కుపాదం మోపాలని సీఎం చంద్రబాబుకు డిమాండ్
- బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి

- మిగతా 2లో...




పెన్ పవర్ డెస్క్:మదనపల్లెలో ఏడేళ్ల బాలికపై జరిగిన హత్యాచారం అత్యంత దారుణమని, గంజాయి మత్తులో ముక్కుపచ్చలారని పసిబిడ్డపై జరిగిన ఈ పైశాచిక ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. ఈ దారుణ ఘటన పట్ల కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నామని, బాలిక కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాలు ఏరులై పారుతున్నాయనడానికి మదనపల్లె

## ఎడిటర్ వ్యూ

### తొలి మహిళా కార్టూనిస్టు రాగతి పండరి

రాగతి పండరి పేరు చెబితే వెంటనే గుర్తుకు వచ్చేవి నవ్వు తెప్పించే కార్టూన్లే. ఆమె పేరు తెలియని సాహిత్య అభిమానులు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. వ్యంగ్య చిత్రాలతో నవ్వించాలనే లక్ష్యంతో అన్ని అడ్డంకులను అధిగమించి జీవిత ఆశయం నెరవేరుకున్న అపురూప కళాకారిణి. సామాజిక అంశాలను ప్రతిబింబించే కార్టూన్లు గీస్తూ మన్ననలు, పురస్కారాలూ అందుకున్న కార్టూనిస్టు రాగతి పండరి. విధి వంచితయై, నాలుగ దుగులు వేసి చుట్టూ ఉన్న ప్రపం చంలో స్వేచ్ఛగా తిరిగే భాగ్యానికి నోచుకోకపోయినా అన్నింటిని అవగాహన చేసుకొని హాస్యంలో రంగరించి లక్ష్యాన్ని చేరుకున్న ఘనత, అసమాన ప్రతిభ ఆమెకే సొంతం.రాగతి పండరి (జూలై 22, 1965 – 19 ఫిబ్రవరి, 2015) తెలుగు వ్యం గ్య చిత్రకారులలో రాశి లోనూ, వాసి లోనూ సమానమైన కీర్తి ప్రతిష్ఠలను ఆర్జించుకున్న ఏకైక మహిళా కార్టూనిస్టు. అంతే కాదు, అనతి కాలంలోనే తెలుగు వ్యంగ్య చిత్ర ఖులా రంగంలో ఎనలేని పేరు తెచ్చుకుని, ఆ రంగంలో అగ్రగణ్యు లైన బాపు, జయదేవ్ ల సరసన నిలబడ గలిగిన స్థాయి చేరుకున్న గొప్పతనం ఆమెది. ఆ గొప్పతనం వెనక అకుంఠిత దీక్ష, అంకిత భావంతో కృషి, వ్యంగ్య చిత్ర కళ మీద ఎనలేని ప్రేమ, నిరంతర పరిశ్రమ ఉన్నాయి. దురదృష్ట వశాత్తూ, ఆమెకు చిన్నతంలో వచ్చిన పోలియో మూలంగా శారీరకంగా బలహీనురాలైనా, ఆ బలహీనతను అధిగమించి, మానసిక ఒత్తిడిని అతిక్రమించి, తనకు ఇష్టమైన కళకే అంకితమై, కార్టూన్లు గీసి అందరి మన్ననలు పొందారు. ఆమె కార్టూనులో ఏ మూల వెదికినా తేట తెలుగు దనమే, ఏ చోట స్పృశించినా తేనెల తెలుగు మాటలే దర్శనం ఇస్తాయి. పండగలు, పబ్బా లు, అల్లుళ్ళు, ఆడ పడుచులు, దొంగలు, పోలీసులు, ఆఫీసులు, పార్కులూ, ఆమె తాకని విషయం లేదు, లాగని తీగ లేదు, నడవని డొంక లేదు. తెలుగు వ్యంగ్య చిత్ర రంగంలో అనేక వ్యంగ్యచిత్ర ధారా వాహికలు వార పత్రికలలో నిర్వ హించిన ఘనత ఆమెదే. పన్నెండు వేలకు పైగా కార్టూన్లు వేసిన ఏకైక మహిళగా ఆమె గుర్తింపు పొందారు. రాగతి పండరి 1965 సంవత్సరం జూలై 22న విశాఖ పట్టణంలో రాగతి గోవిందరావు, శాంతకుమారి దంపతులకు జన్మించారు. చదువు ఇంటి వద్దనే కొనసాగింది. అతి చిన్న వయసులోనే పోలియో వచ్చి, శారీరక లోపం ఏర్పడినా, పట్టు దల, ధైర్యం కలిగి జీవితాన్ని ఆత్మ విశ్వాసంతో, కఠోర పరిశ్రమతో ఎదుర్కొని, కార్టూన్ రంగంలో అగ్ర గణ్యుల సరసన చేరారు. ఆమె తన వ్యంగ్య చిత్ర ప్రస్థానాన్ని 1973లో తన 8వ ఏటనే మొదలు పెట్టారు. బాల్యంలోనే వ్యంగ్య చిత్రాలు ప్రచురణ ప్రారంభ మయ్యింది. 1980–1990 దశకాల మధ్య కొన్ని వేల వ్యంగ్య చిత్రాలను శరపరంపరగా చిత్రించారు. పాఠకుల మనసులను దోచుకున్నారు. అన్ని ప్రముఖ వార, మాస పత్రికలలో ఈమె కార్టూన్లు ప్రచురించ బడ్డా యి. పండుగల సందర్భాలలో పత్రికల సంపాదకులు ఆమె కార్టూన్లను కోరుకుని, అడిగి తెప్పించుకుని తమతమ పత్రికలలో ప్రచురించేవారు. రాగతి పండరి ఆలోచన వచ్చిందే తడవుగా కాగితంపై పెన్సిల్‌తో గీతలు కూడా గీసు కోకుండా నేరుగా స్కెచ్‌పెన్నుతోనే కార్టూన్ వేసేవారు. ఆ క్రమంలో ఐదు పది నిమిషాల స్వల్ప వ్యవధిలోనే కార్టూన్ గీసే విభిన్నమైన శైలి ఆమెది. జయదేవ్ గురువుగా భావించి ఆయన శైలిలో కొద్దిరోజుల పాటు కార్టూన్లు వేసినా, వేగంగా తనదంటూ ఓ ప్రత్యేకమైన శైలిని ఏర్పరుచుకుని ఆమె గీత చూడగానే గుర్తుపట్టేలా శైలిని ఏర్పరుచుకున్నారు. రాగతి పండరి కార్టూన్లలో ఆడవారిని గయ్యాళి భార్య గానో, అత్త గానో మాత్రమే కాకుండా, అనేక ఇతర పాత్రలను, సృష్టించి, చూపించారు. కుదురైన చక్కటి చిత్రీకరణ, గుండ్రటి చేతివ్రాత, తేట తెలుగులో సంభాషణలు ఆమె వ్యంగ్య చిత్రాల ప్రత్యేకత. తెలుగు వ్యంగ్య చిత్రరంగంలో అనేక వ్యంగ్య చిత్ర ధారావాహికలు వార పత్రికల లో నిర్వహించిన ఘనత ఆమెది. సమకాలీన వ్యంగ్య చిత్రాకారు లలో, వార్తా పత్రికలలో పనిచేస్తూ ఉన్న కార్టూనిస్టలను మినహాయిస్తే, రాజకీయ వ్యంగ్య చిత్రాలు వేసే ఏకైక ఫ్రీలాన్స్ కార్టూనిస్టు ఆమె. 'రాజకీయ చెదరంగం' అన్న పేరుతో ఒక దశాబ్దం పైగా రాజకీయ వ్యంగ్య చిత్రాలను ఆంధ్రభూమి వారపత్రికలో ప్రచురించబడటం తనకెంతో ఆనందం కలిగించిందని ఆమె చెపుతుండే వారు. ఆమె వ్యంగ్య చిత్రాలు హాస్యం ప్రధానం గా, ఆకర్షణీయంగా ఉండి, మానవ ప్రవృత్తిలో ఉన్న ద్వంద్వ అలోచానా విధానం, సాఘిక దురాచారాల పట్ల విమర్శల తో కూడి పాఠకులను నవ్వులలో ముంచెత్తటమే కాకుం డా, ఆలోచించటానికి కూడా ఉద్యు క్తులను చేస్తాయి.2001 సంవత్సరం ఉగాది పురస్కారం ఆంధ్ర ప్రదేశ్ అప్పటి గవర్నర్ సి.రంగరాజన్ చేతుల మీదుగా అందుకున్నారు. రాగతి పండరి కార్టూన్ సామ్రా జ్యాన్ని మొత్తం తన కైవసం చేసుకు న్న ఏకైక మహిళ కార్టూనిస్టుగా పేరు ప్రఖ్యాతుల నార్జించారని ఆమె గురు తుల్యులు కార్టూనిస్టు జయ దేవ్, వ్యాఖ్యానించారు. కాలక్రమే ణా, తనకంటూ స్వంత శైలి ఏర్పరుచుకుని, చాలామంది మగ తెలుగు కార్టూనిస్టులు, వృత్తి పరంగా అసూయ పడేలా దూసుకు వచ్చిన ఒకే ఒక మహిళా కార్టూని స్టుగా కార్టూనిస్టు రామకృష్ణ అభివ ర్ణించారు. కార్టూన్ల సాధనలో మొదట్లో తాను గీసిన చిత్రాలను చెన్నైలో నివసించే కార్టూనిస్టు జయదేవ్‌కు పండరి పంపితే మెచ్చు కోవడమే కాకుండా, ఆయన జవాబు రాస్తూ, కార్టూన్లను అవసరమైన సలహాలు, సూచనలు చేశారు. స్వయంగా విశాఖపట్నం వచ్చి తన శిష్యురాలిని అభినందిం చారు.. బాపు అంతటి గొప్ప చిత్రకారుడు రచన మాస పత్రికలో 2005లో ప్రచురించిన వినాయక చవితి కార్టూన్ మెచ్చుకొంటూ లేఖ రాసి, పండరి కార్టూన్‌కు బాపు బొమ్మ గీయడం విశేషం. 2015 ఫిబ్రవరి 19 న విశాఖ పట్టణంలో ఊపిరి తిత్తులకు సంబంధించిన వ్యాధితో కన్ను మూశారు. ఆమె కోరిక ప్రకారం కుటుంబ సభ్యులు ఆమె అవయ వాలను సావిత్రిబాయి పూలే మెమోరియల్ ట్రస్ట్ ద్వారా దానం చేశారు.

## ఆ ఒక్కటి తప్పు... జైలు జీవితం బాగా ఎంజాయ్ చేశాను

- మొదటి పేజి తరువాయి

అయితే, ఈ సమయంలో తాను ఎదుర్కొన్న ఏకైక ఇబ్బంది బాత్రూంలో జారిపడటమేనని, అది మినహా జైలు జీవితాన్ని పూర్తిగా ఎంజాయ్ చేశానని వ్యాఖ్యానించారు. జైలు నుంచి బయటకు వచ్చిన వెంటనే మీడియాతో మాట్లాడిన ఆయన, కూటమి ప్రభుత్వంపై తన పోరాటం ఇకపై రెట్టింపు ఉత్సాహంతో కొనసాగుతుందని స్పష్టం చేశారు.

"నన్ను 18 రోజులు జైల్లో పెడితే భయపడతానని చంద్రబాబు, లోకేశ్ అనుకున్నారేమో. కానీ, ఈ అంబటి రాంబాబు ఎవరికీ భయపడే ప్రశ్నే ఉద్భవించదు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చినప్పుడే జైల్లో ఉండటానికి సిద్ధపడ్డాను. నన్ను జైల్లో పెట్టాలని వారు ఎప్పటినుంచో ప్రయత్నిస్తున్నారు, ఇప్పుడు అవకాశం దొరికింది, లోపల పెట్టారు. కానీ కాలం మళ్లీ తిరిగొస్తుంది. వారు చేసిన పాపానికి మూల్యం చెల్లించక తప్పదు" అని అంబటి హెచ్చరించారు. జైలు తనలో మరింత కసిని, పట్టుదలను పెంచిందని, ఒక్క అడుగు కూడా వెనక్కి వేసే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.

**దాడి వెనుక చంద్రబాబు, లోకేశ్**

తన ఇంటిపై జరిగిన దాడి ఘటనను పూర్తిగా చంద్రబాబు, లోకేశ్ పర్యవేక్షించారని అంబటి రాంబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. "సుమారు ఏడు గంటల పాటు నా ఇంటిపై దుండగులు దాడి చేస్తుంటే పోలీసులు అక్కడే ఉన్నారు. వారి సమక్షంలో, వారి రక్షణలోనే ఈ దాడి జరిగింది. నన్ను రక్షించాల్సిన పోలీసులే 'సార్, మీరు గోడ దూకి పారిపోండి' అని చెప్పారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇది ఆటవిక రాజ్యం కాదా?" అని ఆయన ప్రశ్నించారు. దాడి చేసిన వారికి వెంటనే బెయిల్ వచ్చిందని, బాధితుడినైన తనకు మాత్రం 18 రోజుల తర్వాత బెయిల్ లభించిందని అన్నారు. తన భార్యాబిడ్డలను, మనవళ్లను భయభ్రాంతులకు గురిచేశారని, తనను చంపడానికి కూడా ప్రయత్నించారని ఆరోపించారు.

**జైల్లో సాధారణ ఖైదీగానే..**

జైల్లో అధికారులు నిబంధనల ప్రకారమే వ్యవహరించారని, తాను ప్రత్యేక సౌకర్యాలు ఏవీ కోరలేదని అంబటి తెలిపారు. "జైల్లో పెట్టే ఆహారమే తిన్నాను. అది నాకు నచ్చలేదు. కానీ కలకాలం తినను కదా? బయటి భోజనం కోసం కోర్టు అనుమతి ఇవ్వలేదు. అందుకే లోపలి భోజనమే చేశాను. అందుకే కొంచెం చిక్కినట్టు ఉన్నా, ఆరోగ్యంగానే ఉన్నాను. ఎలాంటి ఇబ్బంది లేదు" అని వివరించారు.జగన్ నాయకత్వంలోనే తన రాజకీయ ప్రస్థానం కొనసాగుతుందని, ప్రాణం ఉన్నంతవరకు ఆయన వెంటే నడుస్తానని అంబటి రాం బాబు పునరుద్ఘాటించారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా, ఎన్ని కేసులు పెట్టినా, ఎన్నిసార్లు జైల్లో పెట్టినా తాను వెనకడుగు వేయనని, ప్రజాస్వామ్యబద్ధంగా ఈ కూటమి ప్రభుత్వాన్ని కూల్చేంతవరకు తన పోరాటం ఆగదని ప్రకటించారు. రాష్ట్రంలో జరిగిన పరి ణామాలపై తనకు పూర్తి సమాచారం లేదని, అన్ని విషయాలు తెలుసుకుని గుంటూరులో రేపు విలేకరుల సమావేశంలో సమగ్రంగా మాట్లాడతానని ఆయన వెల్లడించారు.

## నేను భారత్‌కు వస్తానో, రానో తెలియదు.. ఎందుకంటే!

- మొదటి పేజి తరువాయి

హైకోర్టుకు తెలియజేశారు. తాను భారత్‌కు ఎప్పుడు తిరిగి వస్తానో తెలియదని అన్నారు. తాను బ్రిటన్ దాటి రాకుండా చట్టపరమైన ఆంక్షలు ఉన్నాయని, అందుకే ఎప్పుడు తిరిగి వచ్చేది చెప్పలేనని తెలిపారు.ఈ మేరకు విజయ్ మాల్యా తరఫు న్యాయవాది అమిత్ దేశాయ్ బాంబే కోర్టులో ఒక స్టేట్‌మెంట్‌ను సమర్పించారు. మాల్యా దగ్గర యాక్టివ్ ఇండియన్ పాస్‌పోర్టు లేదని, అదేవిధంగా దేశం దాటి వెళ్లకుండా ఇంగ్లండ్, వేల్స్ కోర్టుల ఆంక్షలు ఉన్నాయని కోర్టుకు సమర్పించిన స్టేట్‌మెంట్‌లో పేర్కొన్నారు.బాంబే హైకోర్టు చీఫ్ జస్టిస్ చంద్రశేఖర్, జస్టిస్ గౌతమ్ అంఖద్‌లతో కూడిన ధర్మాసనం గత వారం విజయ్ మాల్యా పిటిషన్‌పై విచారణ జరపడానికి నిరాకరించింది. తనను పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడిగా ప్రకటించడాన్ని ఆయన కోర్టులో సవాల్ చేశారు. అయితే మాల్యా భారత్‌కు రాకుండా ఈ పిటిషన్‌పై విచారణ జరపలేమని స్పష్టం చేసింది. మాల్యాకు భారత్‌కు తిరిగొచ్చే ఉద్దేశం ఉందా, లేదా? అని ప్రశ్నించింది.ఈ నేపథ్యంలో మాల్యా తన తరఫు న్యాయవాది ద్వారా బాంబే హైకోర్టులో తాజా స్టేట్‌మెంట్‌ను సమర్పించారు. ఈ పిటిషన్ విచారణ జరిపేందుకు ఆయన ప్రత్యక్షంగా కోర్టుకు హాజరు కావాల్సిన అవసరం లేదంటూ అమిత్ దేశాయ్ కోర్టులో వాదనలు వినిపించారు.

# చైనా రోబో డాగ్ కొని తామే అభివృద్ధి చేశామని ప్రచారం.. ఏఐ సదస్సులో యూనివర్సిటీ చీటింగ్

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ స్థాయి 'ఏఐ ఇంపాక్ట్' సదస్సులో ఓ యూనివర్సిటీ నిర్వాకంతో కలకలం రేగింది. చైనాకు చెందిన రోబో డాగ్ ను తమ ఆవిష్కరణగా ప్రదర్శించడమే ఈ కలకలానికి కారణం. ఉత్తరప్రదేశ్ కు చెందిన గల్గోటియాస్ యూనివర్సిటీ ప్రతినిధులు ఈ నిర్వాకానికి పాల్పడ్డారు. సోషల్ మీడియాలో ఈ రోబోట్ వీడియోలు వైరల్ కాగా.. చైనాకు చెందిన రోబో డాగ్ ను పోలి ఉందని నెటిజన్లు గుర్తించడంతో యూనివర్సిటీ మోసం బయటపడింది. దీంతో యూనివర్సిటీపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. సదస్సు నుంచి ఆ విద్యాసంస్థను తక్షణమే గెంటివేసి, వారికి కేటాయించిన స్టాల్‌ను అధికారులు ఖాళీ చేయించారు.

**అసలేం జరిగిందంటే..**

గ్రేటర్ నోయిడాకు చెందిన గల్గోటియాస్ యూనివర్సిటీ ఏఐ సదస్సులో ఒక స్టాల్‌ను ఏర్పాటు చేసింది. తమ విశ్వవిద్యాలయంలోని 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'లో 'ఒరియన్' పేరుతో ఒక రోబోడాగ్‌ను స్వయంగా అభివృద్ధి చేశామని వర్సిటీ ప్రతినిధులు ప్రచారం చేశారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

**మోసం బయటపడిందిలా..**

యూనివర్సిటీ ప్రదర్శించిన రోబోడాగ్ చైనాకు చెందిన రోబోటిక్ కంపెనీ 'యూనిట్రీ' అభివృద్ధి చేసిన '+శీ2' మోడల్‌ను పోలి ఉందని నెటిజన్లు గుర్తించారు. ఆన్‌లైన్ లో సుమారు రూ.2 లక్షల నుండి రూ.3 లక్షల ధరకు భారతీయులకూ ఈ రోబోడాగ్ అందుబాటులో ఉంది. దీంతో సదరు యూనివర్సిటీ మోసం బయటపడింది. విదేశీ టెక్నాలజీని కొనుగోలు చేసి, దానిని భారత్ ఆవిష్కరణగా ప్రచారం చేసుకోవడంపై నెటిజన్లు తీవ్రంగా విమర్శలు గుప్పించారు.

**యూనివర్సిటీ ఏమంటోందంటే..**

వివాదం ముదరడంతో యూనివర్సిటీ వివరణ ఇచ్చుకునే ప్రయత్నం చేసింది. తాము దానిని చైనా నుంచే కొనుగోలు చేశామని చెప్పింది. విద్యార్థుల పరిశోధనల కోసం ఒక సాధనంగా మాత్రమే వాడుతున్నామని పేర్కొంది. ఆ రోబో డాగ్ ను తామే అభివృద్ధి చేశామని ఎక్కడా ప్రచారం చేసుకోలేదని పేర్కొంది. అయితే, సోషల్ మీడియాలో ఉన్న వీడియోల్లో మాత్రం ఆ విద్యాసంస్థ ప్రతినిధులు ఇది తమ సొంత ఆవిష్కరణ అని స్పష్టంగా చెప్పడం గమనార్హం.

**కేంద్రం సీరియస్.. కఠిన చర్యలు**

అంతర్జాతీయ ప్రతినిధులు, టెక్ దిగ్గజాలు హాజరైన సదస్సులో ఇలాంటి తప్పుదారి పట్టించే చర్యలకు పాల్పడటంపై కేంద్ర ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశ గౌరవానికి భంగం కలిగించేలా వ్యవహరించిన గల్గోటియాస్ యూనివర్సిటీ స్టాల్‌ను తొలగించి, సదస్సు నుంచి వారికి ఉద్వాసన పలికింది.

## రాష్ట్రంలోని రైతు సోదరులకు శుభవార్త!

ఆంధ్రప్రదేశ్‌లోని శనగ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా 2025–26 రబీ సీజన్‌కు సంబంధించి శనగల కొనుగోలు ప్రక్రియను నేటి నుంచే రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభిస్తున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ ధరల మద్దతు పథకం కింద మొత్తం 94,500 మెట్రిక్ టన్నుల శనగలను సేకరించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ నుంచి ఆదేశాలు అందాయని, నాఫెడ్, ఎన్‌సీసీఎఫ్ సంస్థల ద్వారా ఈ కొనుగోళు జరుగుతాయని వివరించారు.కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేసేందుకు అన్ని జిల్లాల్లో సీఎం యాప్ ద్వారా పర్యవేక్షణ ఉంటుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ప్రతి జిల్లాలో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటైన జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీలు ఈ సేకరణను పర్యవేక్షిస్తాయని తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన, మార్కెటింగ్, ఏపీ మార్క్‌ఫెడ్ వంటి అన్ని శాఖల సమన్వయంతో నేరుగా రైతు సేవా కేంద్రాల్లోనే కొనుగోళ్లను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రక్రియలో పూర్తి పారదర్శకత కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, స్వయం సహాయక సంఘాలను కూడా భాగస్వామ్యం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3.25 లక్షల హెక్టార్లలో శనగ పంట సాగు చేయగా, దాదాపు 3.77 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రైతులు తమ పంటను విక్రయించేందుకు సమీపంలోని రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. పంట కొనుగోలు చేసిన 15 రోజుల లోపే డబ్బులు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. రైతుల సంక్షేమానికి తమ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని అచ్చెన్నాయుడు పునరుద్ఘాటించారు.

## మంత్రి కాన్వాయ్‌పై దాడి... బాల్క సుమన్ అరెస్టు

- మొదటి పేజి తరువాయి

సుమన్‌ను అరెస్టు చేసే సమయంలో కార్యకర్తలు అడ్డుకునే ప్రయత్నం చేయగా, పోలీసులు వారిపై లాఠీఛార్జ్ చేసి చెదరగొట్టారు.క్యాతనపల్లిలోని ఆయన నివాసంలో బాల్క సుమన్‌ను అరెస్టు చేసిన పోలీసులు మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం రామగుండం తరలించనున్నారు. వివేక్ కాన్వాయ్‌పై దాడికి సంబంధించి రామకృష్ణాపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఏ1గా బాల్క సుమన్, ఏ2గా మూల రాజిరెడ్డి పేర్లను పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీకి మెజారిటీ స్థానాలు వచ్చాయి. అయితే కుట్రపూరితంగా మున్సిపాలిటీని చేజిక్కించుకోవాలని మంత్రి వివేక్ ప్రయత్నిస్తున్నారని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఈ క్రమంలో ఈరోజు బీఆర్ఎస్, సీపీఐ పార్టీలు కలిసి క్యాతనపల్లి బంద్ కు పిలుపునిచ్చాయి.

## కల్తీ నెయ్యి అంశంపై చర్చకు సిద్ధం... ఆధారాలు ఉంటే అసెంబ్లీలో చర్చకు రండి

- మొదటి పేజి తరువాయి

అది నెయ్యి కాదు, రసాయనాల మిశ్రమమని సిట్ రిపోర్ట్ తేల్చిందని తెలిపారు. చర్చకు సిద్ధమని సభలోనే మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారని గుర్తుచేశారు.దేవుడంటే వైసీపీ సభ్యులకు భక్తిభావం లేదని... పాల సేకరణ కూడా లేని సంస్థకు నెయ్యి సరఫరా కాంట్రాక్టును ఇచ్చారని అనిత మండిపడ్డారు. ఆ నెయ్యిలో ఎలాంటి రసాయనాలు కలిపారో కూడా సభలో చర్చిద్దామని అన్నారు. గతంలో పింక్ డైమండ్ పేరుతో సభా సమయాన్ని వృథా చేశారని... అధికారుల విచారణలో అసలు పింక్ డైమండే లేదని తేలిందని చెప్పారు. వేంకటేశ్వరస్వామితో పెట్టుకోవద్దని హెచ్చరించారు. సాక్షి పేపర్ రాసే విషయాలనే వైసీపీ నేతలు మాట్లాడుతుంటారని అనిత దుయ్యబట్టారు. వైసీపీ హయాంలో యాడ్స్ రూపంలో సాక్షికి రూ. 600 కోట్ల ప్రజాధనాన్ని చెల్లించారని విమర్శించారు. మదనపల్లి చిన్నారి హత్య కేసు నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నాడని... తప్పు చేశాడు కాబట్టే మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు.

## ముక్కుపచ్చలారని పసిబిడ్డపై గంజాయి మత్తులో జరిగిన పైశాచికం ఇది

- మొదటి పేజి తరువాయి

ఘటనే నిదర్శనమని షర్మిల ఆరోపించారు. డ్రగ్స్, గంజాయిపై డేగ కన్ను పెట్టామని, ఉక్కుపాదం మోపుతామని కూటమి ప్రభుత్వం చెప్పుకోవడమంతా ఆర్భాటమేనని విమర్శించారు. మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రభుత్వం చేస్తున్న ప్రచారమంతా తూతూ మంత్రంగానే మిగిలిపోయిందని ఆమె దుయ్యబట్టారు. ప్రభుత్వ వైఫల్యం కారణంగానే ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయని విమర్శించారు.బాధిత బాలిక కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పైశాచిక ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని కోరారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయంలో వ్యక్తిగతంగా దృష్టి సారించాలని, గంజాయి, డ్రగ్స్ సరఫరాపై ఉక్కుపాదం మోపడంతో పాటు నిరంతరం నిఘా వ్యవస్థను పటిష్ఠం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి రాష్ట్రాన్ని కాపాడటంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని షర్మిల స్పష్టం చేశారు.

## మేం కూడా లడ్డూపై చర్చిద్దామనే కోరుతున్నాం

ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వంపై ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణ తీవ్ర విమర్శలు గుప్పించారు. మండలి మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ... తిరుమల లడ్డూ తయారీకి వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని అసత్య ప్రచారం చేస్తున్నారని, సీబీఐ దర్యాప్తులో ఎలాంటి కొవ్వు లేదని తేలిందని ఆయన అన్నారు."ఇందాపూర్ ద్వారా దోచుకోవాలనేది చంద్రబాబు దుర్బుద్ధి. హోంమంత్రి వచ్చి ఏదేదో మాట్లాడుతున్నారు. మేం కూడా వాస్తవాలు తేల్చాలనే తిరుమల లడ్డూపై మండలిలో చర్చిద్దామని కోరుతున్నాం. ఇందాపూర్‌తో హెరిటేజ్ సంస్థ చీకటి ఒప్పందం చేసుకుంది. సభలో బడ్జెట్‌తో పాటు ఇందాపూర్, హెరిటేజ్‌పై చర్చించాల్సిందే" అని బొత్స అన్నారు.తాము చెబుతున్న దాంట్లో అవాస్తవాలు ఉంటే వాస్తవాలను తేల్చడానికి చర్చకు రావాలని బొత్స సవాల్ విసిరారు. ఆధారాలతో సహా తాము నిరూపిస్తామని చెప్పారు. రూ.320కి కొనుగోలు చేసే నెయ్యిని రూ.700కి పెంచడం వెనుక ఉన్న కారణం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు చిత్తశుద్ధి ఉంటే చర్చకు రావాలని అన్నారు. వీళ్లు చేస్తున్న దోపిడీని బీజేపీ నేతలు సమర్థిస్తారా? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వానికి అధికారంలో ఉండే నైతికత లేదని అన్నారు. గతంలో తిరుమల లడ్డూ ఇస్తే భక్తులు కళ్లకు అద్దుకుని తినేవారని, ఇప్పుడు లడ్డూ ఇస్తే పరిశీలించి చూసి తింటున్నారని బొత్స చెప్పారు. మంత్రి నారా లోకేశ్ తెలిసీ తెలియక మాట్లాడుతున్నారని విమర్శించారు. తాము పట్టుకోల్పోయామనే భావనలో ఆయన ఉంటే ఉండనివ్వాలని... తమకు ఎలాంటి నష్టం లేదని అన్నారు.

## దేశ భద్రతకు రాహుల్ అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి

లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ భారత వ్యతిరేక శక్తులతో సంబంధాలు పెట్టుకున్నారని ఆరోపించారు. దేశ భద్రతకు రాహుల్ అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి అని మండిపడ్డారు. దేశీయంగా, విదేశీ పర్యటనల్లో రాహుల్ నక్సలైట్లు, తీవ్రవాదులు, జార్జ్ సోరోస్ వంటి దేశ వ్యతిరేక భావజాలం ఉన్న వ్యక్తులతో సమావేశాలు జరుపుతున్నారని ఆరోపించారు. బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే కూడా రాహుల్ గాంధీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయాలని కోరుతూ లోక్ సభలో మోషన్ ప్రవేశపెట్టారు. జార్జ్ సోరోస్ వంటి దేశ వ్యతిరేక శక్తుల సాయంతో తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తూ, దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఎన్నికల్లో పోటీ చేయకుండా ఆయనపై జీవితకాల నిషేధం విధించాలని కోరారు.

## భారత్‌కు ఇది చరిత్రాత్మక సమయం

- మొదటి పేజి తరువాయి

అయితే ఈ అవకాశంతో పాటు గొప్ప బాధ్యత కూడా ఉంటుందని సుందర్ పిచాయ్ నొక్కిచెప్పారు. ఏఐ పరిశోధనలలో బలమైన పెట్టుబడులు పెట్టాలని, దాని వినియోగాన్ని అన్ని రంగాలకు విస్తరించాలని ఆయన సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ, ఆర్థిక వ్యవస్థలోని ప్రతి విభాగానికి ఏఐ ప్రయోజనాలు చేరేలా పునాది స్థాయి నిర్మాణం జరగాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. గత కొన్నేళ్లుగా భారత్ డిజిటల్ రంగంలో అద్భుతమైన పురోగతి సాధించిందని పిచాయ్ ప్రశంసించారు. "భారతీయ వినియోగదారులు వాయిస్ ఆధారిత, ఇమేజ్ ఆధారిత సెర్చ్‌లను ప్రపంచంలోనే అత్యధికంగా స్వీకరిస్తున్నారు. ఇది దేశ ప్రజలు కొత్త టెక్నాలజీలను ఎంత వేగంగా అందిపుచ్చుకుంటున్నారో చూపిస్తోంది," అని ఆయన తెలిపారు. గూగుల్ ఏఐ టూల్ 'జెమినై'కి భారతదేశం అతిపెద్ద మార్కెట్లలో ఒకటిగా నిలవడం, ఇక్కడి వినియోగదారులలో ఏఐ పట్ల పెరుగుతున్న ఆసక్తిని ప్రతిబింబిస్తోందని అన్నారు. ఈ పర్యటనలో భాగంగా, సుందర్ పిచాయ్ ప్రధాని నరేంద్ర మోదీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఏఐ రంగంలో భారత్ సాధిస్తున్న పురోగతి, దేశంలోని ప్రతిభావంతులైన విద్యార్థులు, నిపుణులతో గూగుల్ ఎలా కలిసి పనిచేయగలదనే అంశాలపై వారు చర్చించారు. ఈ భేటీపై ప్రధాని మోదీ స్పందిస్తూ, ఏఐ రంగంలో ప్రభుత్వం, గూగుల్ మధ్య సహకారాన్ని మరింతగా పెంచుకునే అవకాశాలపై పిచాయ్‌తో ఫలవంతమైన చర్చలు జరిపినట్లు తెలిపారు.

భవిష్యత్ సాంకేతిక ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయాల్సిన అవసరాన్ని కూడా పిచాయ్ ప్రస్తావించారు. పాఠశాల విద్యార్థులలో చిన్న వయసు నుంచే ఆవిష్కరణ, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో 'అటల్ టింకరింగ్ ల్యాబ్స్'తో కలిసి గూగుల్ పనిచేస్తోందని, తరగతి గదుల్లోకి రోబోటిక్స్, కోడింగ్‌ను తీసుకువెళుతున్నామని వివరించారు. సరైన పెట్టుబడులు, విధానాలు అమలు చేస్తే, భారతదేశ సమగ్ర అభివృద్ధికి, దీర్ఘకాలిక పరివర్తనకు ఏఐ ఒక శక్తివంతమైన సాధనంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## భారత్‌కు ఇది చరిత్రాత్మక సమయం

- మొదటి పేజి తరువాయి

అయితే ఈ అవకాశంతో పాటు గొప్ప బాధ్యత కూడా ఉంటుందని సుందర్ పిచాయ్ నొక్కిచెప్పారు. ఏఐ పరిశోధనలలో బలమైన పెట్టుబడులు పెట్టాలని, దాని వినియోగాన్ని అన్ని రంగాలకు విస్తరించాలని ఆయన సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ, ఆర్థిక వ్యవస్థలోని ప్రతి విభాగానికి ఏఐ ప్రయోజనాలు చేరేలా పునాది స్థాయి నిర్మాణం జరగాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. గత కొన్నేళ్లుగా భారత్ డిజిటల్ రంగంలో అద్భుతమైన పురోగతి సాధించిందని పిచాయ్ ప్రశంసించారు. "భారతీయ వినియోగదారులు వాయిస్ ఆధారిత, ఇమేజ్ ఆధారిత సెర్చ్‌లను ప్రపంచంలోనే అత్యధికంగా స్వీకరిస్తున్నారు. ఇది దేశ ప్రజలు కొత్త టెక్నాలజీలను ఎంత వేగంగా అందిపుచ్చుకుంటున్నారో చూపిస్తోంది," అని ఆయన తెలిపారు. గూగుల్ ఏఐ టూల్ 'జెమినై'కి భారతదేశం అతిపెద్ద మార్కెట్లలో ఒకటిగా నిలవడం, ఇక్కడి వినియోగదారులలో ఏఐ పట్ల పెరుగుతున్న ఆసక్తిని ప్రతిబింబిస్తోందని అన్నారు. ఈ పర్యటనలో భాగంగా, సుందర్ పిచాయ్ ప్రధాని నరేంద్ర మోదీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఏఐ రంగంలో భారత్ సాధిస్తున్న పురోగతి, దేశంలోని ప్రతిభావంతులైన విద్యార్థులు, నిపుణులతో గూగుల్ ఎలా కలిసి పనిచేయగలదనే అంశాలపై వారు చర్చించారు. ఈ భేటీపై ప్రధాని మోదీ స్పందిస్తూ, ఏఐ రంగంలో ప్రభుత్వం, గూగుల్ మధ్య సహకారాన్ని మరింతగా పెంచుకునే అవకాశాలపై పిచాయ్‌తో ఫలవంతమైన చర్చలు జరిపినట్లు తెలిపారు.

భవిష్యత్ సాంకేతిక ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయాల్సిన అవసరాన్ని కూడా పిచాయ్ ప్రస్తావించారు. పాఠశాల విద్యార్థులలో చిన్న వయసు నుంచే ఆవిష్కరణ, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో 'అటల్ టింకరింగ్ ల్యాబ్స్'తో కలిసి గూగుల్ పనిచేస్తోందని, తరగతి గదుల్లోకి రోబోటిక్స్, కోడింగ్‌ను తీసుకువెళుతున్నామని వివరించారు. సరైన పెట్టుబడులు, విధానాలు అమలు చేస్తే, భారతదేశ సమగ్ర అభివృద్ధికి, దీర్ఘకాలిక పరివర్తనకు ఏఐ ఒక శక్తివంతమైన సాధనంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## రసూల్ కుటుంబానికి ఆర్థిక సాయం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 18.
మన దామరమడుగు గ్రామం, గుంటకట్ట ప్రాంతానికి రసూల్ స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మానవతా దృక్పథంతో స్పందించి, వారి కుటుంబానికి తక్షణ సహాయంగా రూ. 10,000/- ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఎమ్మెల్యే సూచన మేరకు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు కర్ణ శేషు బెజవాడ కిషోర్ పీతల చిన్న సుమంత్ స్థానికంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు గౌస్ భాయ్ బాబు గోరె భాయ్ , గయాజ్ స్వయంగా వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఈ ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో తాము ఎప్పుడూ ముందుంటామని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు



పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి జిల్లా । చిత్తూరు జిల్లా । వై.ఎస్.ఆర్. కడప జిల్లా ।

# 15 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించిన పి. ఎ. సి.ఎస్ సొసైటీ చైర్మన్

నెల్లూరు పెన్ పవర్ ఫిబ్రవరి 18.
నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని సజ్జాపురం గ్రామంలో 15 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించిన గుండ్లపాలెం పి.ఎ.సి.ఎస్. సొసైటీ చైర్మన్ పముజుల ప్రదీప్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ఎన్నికల వరకే రాజకీయాలు ఎన్నికలు లేని వేళ కూటమి ప్రభుత్వంలో వచ్చే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తాం. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నెల్లూరు రూరల్ మండలాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తారు. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి సజ్జాపురం గ్రామ అభివృద్ధికి 81.52లక్షల రూపాయలు నిధులు కేటాయించారు. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారి ఆశీస్సులతో రూరల్ ఎమ్మెల్యే



కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని ఒక ఆదర్శ నియోజకవర్గంగా నిలిపేందుకు కృషి చేస్తున్నారు. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పై కార్యక్రమంలో నెల్లూరు రూరల్ మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్, నెల్లూరు ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంఛార్జ్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, గ్రామ సర్పంచ్ అప్పకుటి



నారాయణ, ఉప సర్పంచ్ సూరేపల్లి కొండయ్య, టిడిపి నాయకులు పాశం గోపాలయ్య, యరగల కిష్టయ్య, నెల్లూరు వెంకట రమణ, పోలయ్య, యరగల శేఖర్, గంట తిరుపతయ్యః, ఆనందయ్య, శివ రామయ్య, శ్రీధర్, శేఖర్, గుడి హజరత్ య్య, పెంచలయ్య , పాశం రవి, శశి, అప్పకుటి రవి, యరగల పెంచలయ్య, శ్రీరామయ్య, కె.తిరుపతయ్య, సీతయ్య,సిసింద్రీ, మస్తాన్, రాజా, తదితరులు పాల్గొన్నారు

## పెద్ద సింగ్ ఆనందరావు ను పరామర్శించి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి



నెల్లూరు పెన్ పవర్ ఫిబ్రవరి 18.
ఇందుకూరుపేట మండలం, గంగపట్నం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎలక్ట్రికల్ ఏఈ పెద్దసింగ్ ఆనందరావు అనారోగ్యంతో నెల్లూరులోని కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఆయనను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఆనందరావు ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను వివరాలు అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని కోరిన..మాజీ మంత్రివర్యులువైసీపీ రాష్ట్ర పి ఏ సి సభ్యుల నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి వారి వెంట..వైసీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మవులూరు శ్రీనివాసులురెడ్డి వైసీపీ నాయకులు తంబు వెంకటేశ్వర్లు దేవిరెడ్డి సాయి రెడ్డి పాల్గొన్నారు.

# కోవూరు సీహెచ్‌సీని 100 పడకల హాస్పిటల్ గా అప్‌గ్రేడ్ చేయండి

కోవూరు పెన్ పవర్ ఫిబ్రవరి 18.
కోవూరు, కొడవలూరు, విడవలూరు మండలవాసుల వైద్య సేవలకు కోవూరులోని సి హెచ్ సి మాత్రమే ఆధారం.పెరిగిన జనాభా, వైద్య అవసరాలకు ప్రస్తుతమున్న వైద్యశాల సరిపోవడం లేదు.100 పడకలుగా అప్‌గ్రేడ్ చేయడం ద్వారా స్పెషలిస్ట్ వైద్య సేవలు అందుతాయి.శాసనసభలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. కోవూరు నియోజకవర్గ ప్రజల ఆరోగ్య అవసరాల దృష్ట్యా ప్రస్తుతం ఉన్న 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శాసనసభలో ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం శాసన సభలో ఆమె మాట్లాడుతూ.. కోవూరుతో పాటు విడవలూరు, కొడవలూరు మండలాలకు చెందిన దాదాపు 2 లక్షల మంది ప్రజలకు ఈ ఆసుపత్రే ప్రధాన వైద్య కేంద్రమని పేర్కొన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రస్తుతం ఉన్న 50 పడకల సామర్థ్యం ఏమాత్రం సరిపోవడం లేదని, దీనివల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

కోవూరు పట్టణం భౌగోళికంగా ముంబై జాతీయ రహదారి ( ఎన్ హెచ్-16), కృష్ణపట్నం పోర్ట్ - బళ్లారి జాతీయ రహదారి ( ఎన్ హెచ్-67)ల మధ్య ఉండగా.. తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆమె సభకు వివరించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను అత్యవసరంగా నెల్లూరు తరలించే క్రమంలో ట్రాఫిక్ అంతరాయం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. కోవూరులోనే 100 పడకల ఆసుపత్రి ఉంటే అత్యవసర వైద్య చికిత్సలందించి ప్రాణాలను కాపాడవచ్చని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సభ దృష్టికి తెచ్చారు.
కోవూరు హాస్పిటల్ లో డయాలసిస్ యూనిట్ కోవూరు ప్రాంత కిడ్నీ వ్యాధిగ్రస్తుల కష్టాలను ప్రస్తావిస్తూ నెల్లూరు జి జి హెచ్ లో ఒకే డయాలసిస్ యూనిట్ ఉండడంతో రద్దీ కారణంగా రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత్యంతరం లేని పరిస్థితులలో ప్రైవేటు హాస్పిటల్స్ కు వెళ్లాల్సి వస్తుందని ఆమె వివరించారు. గ్రామీణ ప్రాంత వాసుల వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని కోవూరు ఆసుపత్రిలో డయాలసిస్ యూనిట్ ఏర్పాటు చేయాలని ఆమె విజ్ఞప్తి



చేశారు. కోవూరు ఆసుపత్రిని 100 పడకల హాస్పిటల్ గా అప్‌గ్రేడ్ చేయడం ద్వారా గైనకాలజీ, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్ వంటి స్పెషలిస్ట్ వైద్యుల సేవలు మరియు అధునాతన ల్యాబ్ సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయన్నారు. దీనివల్ల జిల్లా ప్రధాన ఆసుపత్రి ( జి జి హెచ్) పై ఒత్తిడి తగ్గుతుందని ఆమె పేర్కొన్నారు

## కుటుంబ సమగ్ర సమాచార సర్వే త్వరగా పూర్తి చేయండి.

### - కమిషనర్ ఎన్. మౌర్య, ఐఏఎస్.

తిరుపతి/పెన్ పవర్/ఫిబ్రవరి 18
ప్రభుత్వం నిర్వహిస్తున్న కుటుంబ సమగ్ర సమాచార సర్వేని త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, ఐఏఎస్. అధికారులను ఆదేశించారు. నగరంలో కుటుంబ సమగ్ర సమాచార సర్వే, పన్నుల వసూళ్లు, ఎల్.ఆర్.ఎస్., బిపిఎస్ దరఖాస్తుల పరిష్కారం, నక్ష(రీసర్వే), పారిశుధ్యం, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై అన్ని విభాగాల అధికారులు, ఆన్లైన్ ద్వారా స్వర్ణ వార్డు కార్యదర్సులతో మంగళవారం కమిషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న కుటుంబ సమగ్ర సమాచార సర్వేను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి కుటుంబంలోని వారి యొక్క ఆర్థిక, సామాజిక, విద్య తదితర స్థితిగతులను సమగ్రంగా తెలుసుకోవాలని తెలిపారు. నక్ష (రీసర్వే) పనులను గడువు లోపు పూర్తి చేసేలా అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుని పూర్తి చేయాలని తెలిపారు. నగరంలో ఆస్తి పన్ను, నీటి పన్ను తదితర పన్నులను త్వరగా వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. బి.పిఎస్, ఎల్.ఆర్.ఎస్., దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని తెలిపారు. ఈ దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన వినతులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వర్ణ వార్డు కార్యదర్సులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సూచించారు. కాలువల్లో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించి, పారిశుధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని తెలిపారు. నగరంలో ఎక్కడా చెత్త కుప్పలు లేకుండా తొలగించాలని పారిశుధ్య విభాగం అధికారులను ఆదేశించారు. కుటుంబ సమగ్ర సమాచార సర్వేకి వచ్చే మా స్వర్ణ వార్డు కార్యదర్సులకు సమాచారం అందించి సహకరించాలని, పన్నులు సకాలంలో చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ ప్రజలను కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఫైర్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, సర్వేయర్ కోటేశ్వరరావు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు,ఏసీపి లు, తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి ప్రభావమే నేరానికి దారి

### - రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో కమిషన్ ఏర్పాటు చేసి డ్రగ్స్ ను అరికట్టాలి.
### -మాజీ పార్లమెంటు సభ్యులు పెనుమల్లి మధు.

తిరుపతి, పెన్ పవర్,ఫిబ్రవరి 18.
ఏడేళ్ల పసిపాపపై అత్యాచారం జరిపి, దారుణంగా హత్య చేసిన ఘటనలో నిందితుడు గంజాయి సేవించిడనే వార్త తీవ్ర ఆందోళన కలిగిస్తున్నదని సిపిఎం మాజీ రాజ్యసభ సభ్యులు పెనుమల్లి మధు అన్నారు. తిరుపతి సిపిఎం కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ...... రాష్ట్రంలో పెరిగిపోతున్న గంజాయి మత్తు ప్రభావం వల్లే, ప్రజలు ఆందోళనతో ఉన్నారని, స్కూళ్లు, కళాశాలల వద్ద మత్తు అమ్మకాలు పెరిగాయని వివరించారు. 7 ఏళ్ల పసిపాపను సైతం కన్ను మిన్ను కానకుండా అత్యాచారానికి పాల్పడడం వెనుక గంజాయి ప్రభావం ఉందని గుర్తు చేశారు. రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల కారణంగా హత్యలు, అత్యాచారాలు, దాడులు సంఖ్య పెరిగిందని ఆరోపించారు. డ్రగ్స్ మాఫియా తీవ్రతను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణం పున్నయ్య కమిషన్ తరహాలో రిటైర్డ్ జడ్జితో కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటన చేయాలని మాదక ద్రవ్యాల తీవ్రతను గమనించి నిర్దిష్ట సూచనలు చేయడం ద్వారా ప్రభుత్వం చర్యలు తీసుకోవచ్చని అన్నారు. తాజాగా అనకాపల్లి పట్టణంలో 1000 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతుంది అన్నారు. విశాఖ జైలులో మాదకద్రవ్యాల నిందితులతో జైలు సామర్థ్యాన్ని మించి నిండిపోయిందని స్వయంగా జైలు సూపరిండెంట్ ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వాలు మారినా డ్రగ్ మాఫియా తీవ్రతలో మార్పు లేదు. దీనికి కారణాలు వెలికి తీయాలి టన్నుల కొద్ది గంజాయి



నిల్వాలు దొరుకుపోతున్నాయి అంటే రాష్ట్రంలో నేరస్తుల ప్రభావం ఎలా ఉందో అర్థమవుతుందని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, నేతలు కందారపు మురళి, టి.సుబ్రమణ్యం పాల్గొన్నారు

## సుబ్రమణ్యం పిళ్ళై మృతికి పలువురు ప్రముఖుల నివాళి

పలమనేరు,పెన్ పవర్, ఫిబ్రవరి 18,
పలమనేరు పరిరక్షణ సమితి మాజీ అధ్యక్షులు,రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్,తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్రమణ్యం పిళ్ళై మృతికి పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తంచేశారు.బుధవారం ఎమ్మెల్యేఅమరనాథరెడ్డి సతీమణి రేణుకారెడ్డి ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయన కుటుంబ సభ్యులను కలిసి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అలాగే పిపీఎస్ అధ్యక్షులు టి.ఎల్.నరసింహులు, ఏపీఎన్జీజీవో సంఘం తాలూకా అధ్యక్షులు ఆనందబాబు ఘన నివాళులర్పించారు. బుధవారం పట్టణంలోని డీఎస్పీ కార్యాలయం ఎదురుగా ఉన్న స్వగృహం వద్ద భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సుబ్రమణ్యం పిళ్ళై పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం సేవలు అందించి, పదవీ విరమణ తర్వాత తర్వాత తనకున్న సేవా నిరతిలో భాగంగా పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్షుడిగా గతంలో పట్టణ అభివృద్ధికి,ప్రజాసేవకు ఎంతో కృషిచేశారని కొనియాడారు.ఇందులో టీడీపీమండల అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు రెడ్డి,గణేష్,సింగిల్ విండో అధ్యక్షులు వెంకటమునిరెడ్డి, పెద్దబ్బ,మరియు రామచంద్ర,పిపిఎస్ కార్యదర్శి నారాయణ, కార్యవర్గ సభ్యులు పొన్ముడి,రామచంద్ర, దొరసామి,నాగప్ప,సీతా రామయ్య,వీరభద్రగౌడ్ తదితరులు ఉన్నారు




# సాఫ్ట్ వేర్ మెడలో గొలుసు చోరీ.

తిరుపతి, పెన్ పవర్,ఫిబ్రవరి 18.
ద్విచక్ర వాహనంలో వెళుతున్న సాఫ్ట్ వేర్ ఉద్యోగిని లిఫ్ట్ అడిగి మార్గమధ్యంలో ద్విచక్ర వాహనాన్ని ఆపించి బాధితుడి మెడలో గొలుసు చోరీ చేసిన ఘటన బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ సిఐ చిన్న గోవింద్ వివరాల మేరకు...... తిరుపతి రూరల్ మండలం, పేరూరులో నివాసం ఉంటున్న రఘునాథ రెడ్డి సాఫ్ట్ వేర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే తాను నిర్మిస్తున్న భవనం వద్దకు వెళ్ళుతుండగా, మార్గమధ్యంలోని చెర్లోపల్లి వైన్ షాప్ వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి లిఫ్ట్ అడగడంతో అతని ద్విచక్ర వాహనంలో ఎక్కించుకుని ప్రయాణించాడు. కాగా మార్గం మద్యంలో టాయిలెట్ వెళ్లాలి ద్విచక్ర వాహనం కోరడంతో ఆపి వెళ్లే లోపే బాధితుడు మెడలో నుండి చైన్ లాక్కుని పరారయ్యాడు. రిక్షా కాలనీ వైపు వెళుతున్న అతడిని వెంబడించిన పరారు కావడంతో తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ ఆశ్రయించి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. నిందితుడు ఫిర్యాదు మేరకు ఎస్సై శ్రీరాములు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు వెల్లడించారు

# ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు చర్యలు

## - మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్

## -రూ.70 లక్షలతో తాగునీటి పైప్‌లైన్ పనులకు భూమిపూజ.

కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ ఫిబ్రవరి 18
కావలి పట్టణంలో ఇంటింటికి తాగునీరు అందించే దిశగా మున్సిపాలిటీ చర్యలు వేగవంతం చేసినట్లు కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని తొమ్మిదవ వార్డులో రూ. 70 లక్షలతో తాగునీటి పైప్లైన్ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిఆదేశాల మేరకు ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.కావలి పట్టణంలోని 9వ వార్డులో తాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఆదేశాలతో పట్టణంలో ఇంటింటికి తాగునీటి కుళాయిలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా 9వ వార్డులో 15వ ఆర్థిక సంఘం నిధులు నుంచి రూ.70 లక్షల వ్యయంతో పైప్‌లైన్ నిర్మాణం ప్రారంభించామని చెప్పారు.



పట్టణంలో తాగునీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో మార్చి నెలలోపు పైప్‌లైన్ పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ పేర్కొన్నారు. ఈ పనులు 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపడుతున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా పట్టణ టీడీపీ అధ్యక్షులు కిషోర్ బాబు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఈ ప్రాంతానికి పైప్‌లైన్ నిర్మాణం చేపడుతున్నామని అన్నారు.నీటి ఎద్దడి లేకుండా చేయడమే ఎమ్మెల్యే లక్ష్యమని పేర్కొన్నారు. కావలి పట్టణ



కార్యదర్శి బాబురావు మాట్లాడుతూ ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఇచ్చిన హామీలను ఏడాది లోపే నెరవేరుస్తున్నారని తెలిపారు. గత పాలనలో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ప్రస్తుతం సమస్యను పూర్తిగా పరిష్కరించే దిశగా పనులు జరుగుతున్నాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు

# కొడవలూరులో ఆకస్మిక తనిఖీ చేసిన పిడి నాగరాజుకుమారి

కొడవలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 18.
జిల్లాలో జరుగుతున్న వెలుగు సంబంధిత ఎస్ హెచ్ జి ఇన్కమ్ ప్రొఫైల్ నిర్వహణ పై గ్రామస్థాయి పొదుపు సభ్యుల వద్దకే వెళ్లి తెలుసుకుంటున్న పిడి ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు 18- ఎఫ్ఈబి-2026 దిన కొడవలూరు మండలంలోని మానేగుంటపాడు పంచాయతీ లో వెలుగు



సంబంధిత మండల అధికారి కృష్ణవేణి సీసీ ఖాజా మస్తాన్ మరియు క్లస్టర్ వివోఏ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో గ్రూపు సభ్యులతో జరుగుతున్న సమావేశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి గ్రూపు సభ్యులతో... మండల, గ్రామ స్థాయి అధికారులతో నేలపై కూర్చొని మాట్లాడిన నెల్లూరు జిల్లా పి డి నాగరాజుకుమారి ప్రభుత్వం తరపున వస్తున్న లోన్లు అధికారకంగా గ్రూపు సభ్యులకు నేరుగా పడుతున్నాయా లేదా ఏదైనా సమస్యలు ఉన్నాయా అనే విషయాలపై గ్రూపు సభ్యులతో చర్చించడం జరిగింది అలాగే నూతనంగా నియమితులైన ఈ నారీలు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా డీపీఎం లు మధుసూదన్,వెంకటేశ్వర్లు, మండల ఎఫ్ యు ఓ సీసీ రవి, కొడవలూరు సి సి సుకన్య , నార్త్ రాజుపాలెం క్లస్టర్ వి ఓ ఏ లు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ క్షేత్రం

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 18.
2026-27 ఆర్థిక సంవత్సరమునకు వివిధ లైసెన్స్ హక్కులు పొందుటకు దేవస్థానం ఏపీ టూరిజం అతిథి గృహం నందు దేవదాయ శాఖ అధికారులు సమక్షమున బహిరంగ వేలం పాటలు నిర్వహించడం జరిగినది. 1. తలనీలాలు సేకరించుకొను హక్కు గాను రూ. 17,16,000/- (గత సంవత్సరం 15,04,000/-)
2. కొబ్బరిచిప్పలు సేకరించుకొను హక్కు రూ 31,00,000/- (గత సంవత్సరం 24,00,001/-)
3. వస్త్రములు సేకరించుకొను హక్కు రూ 32,30,000/- (గత సంవత్సరం 25,15,000/-)
4. చాపలు, పీటలు, జంకాణా అద్దెకు ఇచ్చుకొనుట 85,500/- (గత సంవత్సరం 36,000/-)
5. గోశాలలోని ఎరువు అమ్మకం గాను ట్రక్కు 1 కి 1700/- (గత సంవత్సరం 1650/-) చొప్పున



హెచ్చుపాట లభించినది.
పాదరక్షలు భద్రపరుచుట, స్క్రాప్ వస్తువులు అమ్మకం మరియు ప్రింటింగ్ చేయుట, ప్లంబింగ్ సామానులు లకు ఎవ్వరు పాల్గొనందున వాయిదా వేయడమైనది.
ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి దేవస్థాన సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి పాలక మండలి సభ్యులు కీలుకుప్ప



శ్రీనివాసులు ముంగర సుధాకర్ సిబ్బంది, పాటదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.
తిరుమూరు అశోక్ రెడ్డి చైర్మన్
మరియు ధర్మకర్త మండల సభ్యులు
అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి
సహాయ కమీషనరు
మరియు కార్యనిర్వహణాధికారి

# అత్యవసర వాహనానికి దారి వదలని ప్రైవేటు బస్సులు

పలమనేరు,పెన్ పవర్, ఫిబ్రవరి 18,
అత్యవసర వాహనానికి దారి వదలని ప్రైవేటు బస్సుల ప్రవర్తనపై పలువురు ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పలమనేరు పట్టణంలో రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల సందడితో నిత్యం ట్రాఫిక్ సమస్య పెరిగిపోతోంది.దీనికి తోడు జాతీయ రహదారిపై ప్రైవేట్ బస్సులు రోడ్డుపైనే




నిలిపి ప్రయాణికులను ఎక్కించు కొనడంతో ప్రజల రాకపోకలకు తీవ్రఇబ్బందులు కలుగు తున్నాయి.ఈనేపథ్యంలో గురువారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఓప్రైవేటు బస్సు రోడ్డుపైనే నిలిపివేయడంతో వెనకే వచ్చిన అత్యవసర సేవల వాహనానికి వెళ్లేందుకు దారి లేక ఇబ్బంది పడింది.సైరన్ మోగిస్తున్నా కనీసం బస్సు కదలకపోవడం గమనార్హం.కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి,ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలసిన అవసరం ఎంతైనా ఉంది.

# చేనేత గర్జన మహాసభను జయప్రదం చేయండి

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 18
22వ తేదీ మంగళగిరిలో రాష్ట్రవ్యాప్తంగా చేనేత కార్మిక సంఘాలు, సహకార సంఘాల ఆధ్వర్యంలో జరగబోయే చేనేత గర్జన మహాసభను జయప్రదం చేయాలని చేనేత సీనియర్ నాయకులు పిలుపునిచ్చారు.బుచ్చిరెడ్డిపాలెం పట్టణం సిపిఎం పార్టీ కార్యాలయంలో గ్రామ చేనేత మాస్టర్ వీవర్స్& కార్మికులు పన్నెం సుబ్బారావు ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత కమిటీ సభ్యులు మాట్లాడుతూ చేనేతల న్యాయమైన కోరికలను సాధించుట కొరకు 16 చేనేత సంఘాలు కలిసి కమిటీగా ఏర్పడి చేనేత మహాగర్జన మహాసభను నిర్వహిస్తున్నామన్నారు.
నేతన్న నేస్తం పథకాన్ని వెంటనే అమలుపరచి, 50 సంవత్సరాలు నిండిన ప్రతి చేనేత కార్మికులకు పెన్షన్ మంజూరు చేయాలన్నారు.చేనేత కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటును అందించి, జీఎస్టీ ని రద్దు చేయాలన్నారు. పేద చేనేత కార్మికులకు మూడు సెంట్లు భూమి అందజేసి పక్కా గృహాలను నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ నిధులలో 2000 కోట్లు చేనేత కార్మికుల కోసం కేటాయించాలన్నారు.
ఈ ప్రధాన కోర్కెలను ప్రభుత్వానికి తెలిసే విధంగా చలో మంగళగిరి కార్యక్రమంలో చేనేత కార్మికులు, చేనేత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని చేనేత మహా గర్జన, మహాసభను జయప్రదం చేయాలని చేనేత సంఘం సీనియర్ నాయకులు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐక్య కార్య చరణ కమిటీ సభ్యులు కటికాల వెంకటేశ్వర్లు, పముజుల శంకరయ్య,



పము జుల హరి, జిల్లా చేనేత నాయకులు జానపాటి రామసుబ్బయ్య, కోడిపల్లి రాజా, కొలమల శ్రీనివాసులు, గుంటూరు వెంకటేశ్వర్లు, కొలమల వెంకటేశ్వర్లు, పడవల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

# సిఎంఆర్ఎఫ్‌తో ప్రజల ప్రాణాలకు రక్ష

కోవూరు పెన్ పవర్ ఫిబ్రవరి 18.
కోవూరుకి చెందిన వ్యక్తికి 2.13 లక్షల ఎల్ ఓ సి అందించిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ సీఎం చంద్రబాబు సీఎం ఆర్ ఎఫ్ తో పునర్జన్మ ప్రసాదిస్తున్నారు.ఆర్థిక భరోసా తో కుటుంబాలను ఆదుకుంటున్నారు లక్షలాది కుటుంబాలకు సిఎం చంద్రబాబు నాయుడు సీఎం ఆర్ ఎఫ్ పునర్జన్మ ప్రసాదిస్తున్నారన్ని కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కోవూరుకు చెందిన గట్టుపల్లి



సురేష్ బాబు అనే వ్యక్తి వైరల్ న్యుమోనియాతో బాధపడుతుండగా అందుకు సంబంధించి రూ. 2.13 లక్షల ఎల్ ఓ సి ని బుధవారం మంగళగిరిలోని తన నివాసంలో ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కష్టకాలంలో పేద మధ్య తరగతి వర్గాలను ఆదుకోవాలన్న సంకల్పంతో సీఎం చంద్రబాబు నాయుడు కోట్లాది రూపాయలు సీఎం ఆర్ ఎఫ్ కింద అందజేస్తున్నారని చెప్పారు. మానవీయ పాలన అందిస్తూ ప్రజా సేవకు నిజమైన అర్థం చెబుతున్నారని అన్నారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో ఆసుపత్రి పాలైన అర్హులైన ప్రతి ఒక్కరికి సి ఎం ఆర్ ఎఫ్ కింద ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ 20 నెలలలో కోవూరు నియోజకవర్గంలో 23 విడతలుగా 653 మంది అనారోగ్య బాధితులకు 6 కోట్ల 74 లక్షల రూపాయలు సి ఎం ఆర్ ఎఫ్ ఆర్థిక సహాయం అందించామన్నారు

# హిందూ కుటుంబాలకు ముగ్గురు పిల్లలు ఉండాలి


## -: ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్- జనాభా క్షీణత సమాజ మనుగడకు ప్రమాదకరమని హెచ్చరిక బలవంతపు

## మత మార్పిడులను అడ్డుకుని, 'ఘర్ వాపసీ'ని ప్రోత్సహించాలని సూచన

## -అక్రమ చొరబాటుదారులను గుర్తించి దేశం నుంచి పంపేయాలని డిమాండ్

## -సమాజంలో వివక్షను రూపుమాపి, ఐక్యంగా ఉండాలని హితవు

నెల్లూరు పెన్ పవర్ ఫిబ్రవరి 18.
హిందూ సమాజం సంఘటితమై, బలంగా మారాలని, జనాభా క్షీణతను అరికట్టేందుకు నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ( ఆర్ ఎస్ ఎస్) చీఫ్ మోహన్ భగవత్ పిలుపునిచ్చారు. బలవంతపు మత మార్పిడులను నిలువరించాలని, 'ఘర్ వాపసీ' ప్రయత్నాలను వేగవంతం చేయాలని ఆయన సూచించారు. మంగళవారం లక్నోలోని నిరాలా నగర్‌లో జరిగిన ఓ సామాజిక సామరస్య కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా భగవత్ మాట్లాడుతూ హిందూ జనాభా తగ్గడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి హిందూ కుటుంబంలో కనీసం ముగ్గురు పిల్లలు ఉండాలని, ఇది సమాజ దీర్ఘకాలిక మనుగడకు అత్యవసరమని నొక్కిచెప్పారు. "ఒక కుటుంబంలో సగటున ముగ్గురు కంటే తక్కువ పిల్లలు ఉన్న ఏ సమాజమైనా భవిష్యత్ తరాలలో అంతరించిపోయే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు తేల్చారు" అని ఆయన గుర్తుచేశారు. నూతన దంపతులు ఈ బాధ్యతను అర్థం చేసుకోవాలని కోరారు.
బలవంతపు, ప్రలోభాలతో కూడిన మత మార్పిడులకు వెంటనే స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. హిందూ మతంలోకి తిరిగి రావాలనుకునే వారిని స్వాగతించే 'ఘర్ వాపసీ' కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, వారికి సరైన మద్దతు ఇవ్వాలని అన్నారు. అక్రమ చొరబాటుదారుల విషయంలో కఠినంగా వ్యవహరించాలని, వారిని వెంటనే గుర్తించి దేశం నుంచి పంపించివేయాలని భగవత్ డిమాండ్ చేశారు.అదే సమయంలో, సమాజంలో ఐక్యత ప్రాముఖ్యతను ఆయన వివరించారు. మనమందరం ఒకే మాతృభూమి బిడ్డలమని, కాలక్రమేణా అలవాటుగా మారిన వివక్షను



నిర్మూలించాలని పిలుపునిచ్చారు. అంతర్గత, బాహ్య సవాళ్ల పట్ల అప్రమత్తంగా ఉంటూ హిందూ సమాజం తన గుర్తింపును, భవిష్యత్తును కాపాడుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సిక్కు, బౌద్ధ, జైన వర్గాలతో పాటు పలు ఆధ్యాత్మిక, సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు

# అర్హులైన వారందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేస్తాం

## -జిల్లాకలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు,పెన్ పవర్, ఫిబ్రవరి 18,
జిల్లాలో అర్హులైన వారందరికీ అక్రిడేషన్ కార్డుల మంజూరు చేయడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన డి.ఎమ్.ఎ.సి.కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్, ఎన్.వేలాయుధం, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నిబంధనల



మేరకు,అర్హత కలిగిన ప్రతి ఒక్క ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.దశలవారీగా డి.ఎమ్.ఎ.సి.కమిటీ సమావేశాలు నిర్వహించి అక్రిడేషన్ కార్డులు మీడియా ప్రతినిధులకు అందజేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు,ఎస్. గంగాధర్,జి.రమేష్ బాబు,ఏ.బాలాజీ, లక్ష్మీపతి,హరిప్రసాద్, గోపి,పి.రాజేంద్ర నాయుడు,పి.చంద్ర ప్రకాష్,జగదీష్,వై కాళేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# పండుగ లను కలిసి మెలిసి ప్రశాంతంగా జరుపుకోవాలి

## -సి.ఐ.మోహన్ రెడ్డి పిలుపు

పలమనేరు,పెన్ పవర్, ఫిబ్రవరి 18,
పలమనేరు పట్టణంలో గురువారం జరగబోయే ఛత్రపతి శివాజీ శోభయాత్ర మరియు రంజాన్ మాసం ప్రారంభమవుతున్న సందర్భంగా శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని పలమనేరు సిఐ మోహన్ రెడ్డి పీస్ కమిటీని ఏర్పాటు చేశారు.హిందూ,ముస్లిం మతపెద్దలను పిలిపించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సిఐ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. మత పరమైన గొడవలకు ఎటువంటి తావు లేకుండా,కలిసి మెలిసి పండుగలు నిర్వహించు కోవాలని పిలుపు నిచ్చారు.సోషల్ మీడియాలో మతాలను రెచ్చగొట్టే పోస్టులు గానీ, వీడియోలుగాని షేర్ చేస్తే ఆవ్యక్తులపై కఠిన చర్యలు తీసు కుంటామని ఆయన హెచ్చరించారు.వ్యక్తుల మధ్య ఏదైనా గొడవలు జరిగితే దానిని మతాలకు ఆపాదించకుండా పోలీసులను ఆశ్రయించాలని కోరారు.ఇందులో ఎస్.ఐ.లు లోకేశ్వర్ రెడ్డి,స్వర్ణతేజ తదితరులు పాల్గొన్నారు



# తిరుమలలో పాదరక్షల ట్రాకింగ్ వ్యవస్థకు విశేష స్పందన

## -ఆరు నెలల్లో 8.45 లక్షల లావాదేవీలు భక్తుల్లో హర్షాతిరేకాలు

తిరుమల/పెన్ పవర్/ఫిబ్రవరి 18
తిరుమలలో భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అమలు చేస్తున్న క్యూఆర్ కోడ్ ఆధారిత పాదరక్షల ట్రాకింగ్ మరియు మేనేజ్‌మెంట్ వ్యవస్థకు విశేష స్పందన లభిస్తోంది. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ప్రవేశపెట్టిన ఈ విధానం ద్వారా భక్తులు తమ పాదరక్షలను సులభంగా డిపాజిట్ చేసి, తిరిగి వేగంగా మరియు సురక్షితంగా పొందగలుగుతున్నారు. రద్దీ ప్రాంతాల్లో పాదరక్షల గందరగోళాన్ని నివారించడంలో ఈ స్మార్ట్ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తోంది.
2025 సెప్టెంబర్ నుండి 2026 ఫిబ్రవరి 15 వరకు మొత్తం 8,45,816 పాదరక్షల డిపాజిట్‌డెలివరీ లావాదేవీలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ కాలంలో 4,24,047 జతల పాదరక్షలు స్వీకరించగా, వాటిలో 4,21,769 జతలను భక్తులకు సురక్షితంగా తిరిగి అందజేశారు. దాదాపు అన్ని కేంద్రాల్లో తిరిగి పొందే శాతం అత్యంత అధికంగా నమోదు కావడం ఈ వ్యవస్థపై భక్తుల విశ్వాసాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తోంది. ఏటీజీహెచ్, కృష్ణతేజ సర్కిల్, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రం, పీఏసీ5, రామ్ భగీచ విశ్రాంతి గృహం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వంటి ప్రధాన కేంద్రాల్లో పెద్దఎత్తున లావాదేవీలు జరిగి, అధిక శాతం పంపిణీ నమోదైంది. ఫిబ్రవరి 1 నుండి 15వ తేదీ వరకు కేవలం 15 రోజుల్లోనే 1,35,314 లావాదేవీలు జరగడం ఈ వ్యవస్థ వేగం, క్రమబద్ధతను చాటుతోంది. గతంలో రద్దీ సమయాల్లో పాదరక్షలు అస్తవ్యస్తంగా పడి ఉండటం, తప్పిపోవడం వంటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరి ప్రత్యేక చొరవ తీసుకుని ఈ విధానాన్ని అమలు చేశారు. కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ సహకారంతో డిప్యూటీ ఈవో శ్రీ సోమన్నారాయణ ఆధ్వర్యంలో అమలులోకి వచ్చిన ఈ విధానం వల్ల పాదరక్షల నిర్వహణలో పారదర్శకత, క్రమబద్ధత పెరిగి భక్తులకు కలిగే ఇబ్బందులు గణనీయంగా తగ్గాయి. నూతన ట్రాకింగ్ విధానం అమలులోకి వచ్చిన తర్వాత పాదరక్షల గందరగోళం దాదాపు పూర్తిగా తొలగిపోయిందని భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అవసరాన్ని బట్టి అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయడం, సిబ్బంది సంఖ్యను పెంచడం వంటి చర్యలు చేపట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. త్వరలో కల్యాణకట్ట, బేడి



ఆంజనేయస్వామి ఆలయం, ఏటీసీ సర్కిల్ ప్రాంతాల్లో మరో మూడు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. తిరుమల శ్రీవారి ఆలయం చుట్టూ ఉన్న నాలుగు మాడ వీధుల్లో ప్రతిరోజూ ఉత్సవమూర్తులు విహరించేవారని, అందువల్ల అక్కడ పాదరక్షలు ధరించడం నిషిద్ధమని అధికారులు తెలిపారు. కావున భక్తులు తప్పనిసరిగా టీటీడీ ఏర్పాటు చేసిన ఈ స్మార్ట్ షూ కీపింగ్ విధానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ ఆధునిక ట్రాకింగ్ వ్యవస్థ వల్ల తిరుమలలో పరిశుభ్రత మెరుగుపడటమే కాకుండా, భక్తులకు సౌకర్యవంతమైన మరియు ఆహ్లాదకరమైన దర్శన అనుభవం అందించడమే ప్రధాన లక్ష్యమని అధికారులు వెల్లడించారు




# డా. మయూరి శ్యామ్ యాదవ్‌కు ఘన సత్కారం

గూడూరు, పెన్ పవర్,ఫిబ్రవరి 18:
డైమండ్ వరల్డ్ రికార్డ్ అవార్డు గ్రహీత డా. మయూరి శ్యామ్ యాదవ్‌ను రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. గూడూరులోని ఏఏఆర్ రోటరీ భవనంలో నిర్వహించిన రోటరీ క్లబ్ వారాంత సమావేశంలో ఈ కార్యక్రమం జరిగింది.డాక్టర్ బండి శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) డైమండ్ వరల్డ్ రికార్డ్ అవార్డు సాధించిన సందర్భంగా క్లబ్ సభ్యులు అభినందనలు తెలియజేశారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ వి. వెంకటేశ్వర్లు రెడ్డి, సెక్రటరీ మల్లు విజయకుమార్ రెడ్డి, పీడీజీ మునిగిరీష్, పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ దశరథరామిరెడ్డి, సీనియర్ రొటేరియన్స్ ఎస్వి నాగేంద్ర ప్రసాద్, పి.వి. కృష్ణయ్య, ప్రెసిడెంట్ ఎలెక్ట్ తిరుమూరు సురేష్ రెడ్డి తదితరులు శాలువా కప్పి, స్మారక చిహ్నం అందజేసి సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు రోటరీ సభ్యులు డా. మయూరి శ్యామ్ యాదవ్ సాధించిన విజయం గూడూరు పట్టణానికి గర్వకారణమని పేర్కొన్నారు. యువతకు ఆయన ఆదర్శంగా నిలుస్తారని తెలిపారు.కార్యక్రమంలో రోటరీ మిత్రులు, ఆహ్వానితులు పాల్గొన్నారు

# గూడూరులో రమజాన్ నెలవంక దర్శనంతో సంబరాలు

గూడూరు, పెన్ పవర్,ఫిబ్రవరి 18:



పవిత్ర రమజాన్ మాసం ప్రారంభాన్ని సూచించే నూతన చంద్రమాసం (నెలవంక) దర్శనమివ్వడంతో గూడూరు పట్టణంలో ముస్లిం సోదరులు ఆనందోత్సాహాలతో సంబరాలు నిర్వహించారు. మంగళవారం సాయంత్రం ఆకాశంలో నెలవంక కనిపించడంతో మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.
చంద్ర దర్శనం అనంతరం పట్టణంలోని పలు ప్రాంతాల్లో యువత బాణాసంచా కాల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ రమజాన్ మాసాన్ని ఆహ్వానించారు.
పవిత్ర రమజాన్ నెలలో ఉపవాస దీక్షలు ఆచరించి, ప్రార్థనలు, దానధర్మాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మత పెద్దలు తెలిపారు. పట్టణంలోని మసీదుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.
రమజాన్ మాసం శాంతి, సహనం, దాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని మతపెద్దలు పేర్కొన్నారు.






# ప్రాణాలకు తెగించిన సర్పంచ్.. రేణిగుంటలో కత్తితో యువకుడి వీరంగం





రేణిగుంట ఫిబ్రవరి 18, పెన్ పవర్
రేణిగుంట నడిబొడ్డున ఓ యువకుడు కత్తితో వీరంగం సృష్టించడం కలకలం రేపింది. బుధవారం ఉదయం అంబేద్కర్ కూడలి వద్ద మద్యంమత్తులో ఉన్న యువకుడు కత్తి పట్టుకుని ప్రజలపైకి దూసుకెళ్తూ హల్చల్ చేశాడు. తనను తాను పొడుచుకుంటూ వీధిలో రక్త మోడటం తో స్థానికులు బెంబేలెత్తిపోయారు. ఈ ఉత్కంఠ భరిత సమయంలో రేణిగుంట సర్పంచ్ నాగేశం సాహసోపేతంగా ముందుకు వచ్చి ఆ ఉన్మాదిని కట్టడి చేశారు. ఆయన చొరవను స్థానికులు అభినందనలతో ముంచెత్తారు. దాదాపు గంటసేపు ట్రాఫిక్ స్తంభించి పోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పట్టణ స్థలానికి చేరుకున్న పోలీసులు ట్రాఫిక్ ని క్రమబద్ధీకరించి ఆకతాయిని అదుపులో తీసుకొని ఆటోలో ఆసుపత్రికి తరలించారు. కుటుంబ కలహాల నేపథ్యంలో గొడవపడి చెన్నై నుండి రేణిగుంట చేరుకుని అంబేద్కర్ కూడలి వద్ద వీరాంగం సృష్టించాడు. పోలీసులు అతనిని అదుపులో తీసుకొని తిరుపతి హాస్పిటల్ కి తరలించగా అక్కడ కూడా తప్పించుకొని పారిపోయినట్లు సమాచారం

# శ్రీకాళహస్తిలో ఎంజీఎం స్కూల్‌లో ఘనంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎగ్జిబిషన్



శ్రీకాళహస్తి, పెన్ పవర్ ,ఫిబ్రవరి ,18:
శ్రీకాళహస్తిలోని ఎంజీఎం స్కూల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఎగ్జిబిషన్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా డివైఈవో మహేశ్వర్‌తో పాటు శ్రీకాళహస్తి ఎంఈఓ బాలయ్య ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు రూపొందించిన రోబో నమూనాలను ప్రదర్శిస్తూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాబోయే తరాల్లో ఎంతటి ప్రాముఖ్యత సంతరించుకోనుందో వివరించారు. తక్కువ సమయంలో ఎక్కువ పనిని సులభంగా నిర్వహించే విధానాలు, అలాగే సైనిక రంగంలో ప్రమాదాలు లేకుండా రోబోల ద్వారా యుద్ధ కార్యకలాపాలు నిర్వహించే అవకాశాలపై అవగాహన కల్పించారు. ఏఐ ద్వారా భవిష్యత్తులో సైనికుల ప్రాణ రక్షణకు కీలక పాత్ర ఉంటుందని వక్తలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎంజీఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గుద్లూరు మయూర్ మాట్లాడుతూ, విద్యా, వైద్య, రక్షణ రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విప్లవాత్మక మార్పులు తీసుకురానుందని తెలిపారు. మానవ మేధస్సుతో పాటు శ్రమను కూడా భర్తీ చేసే స్థాయికి ఏఐ అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అతిథులకు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో ఎంజీఎం స్కూల్ హెడ్‌మాస్టర్ మునిరత్నం నాయుడు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని ఎగ్జిబిషన్‌ను సందర్శించారు.

# సుబ్రహ్మణ్యం పిళ్ళైకు బలిజసంఘం సభ్యుల ఘన నివాళులు



పలమనేరు,పెన్ పవర్, ఫిబ్రవరి 18,
పట్టణానికి చెందిన పలమనేరు పరిరక్షణ సమితి మాజీ అధ్యక్షులు,రిటైర్డ్ ఏ.ఎస్.ఐ.టీడీపీ నాయకులు సుబ్రహ్మణ్యం పిళ్ళై మృతిచెందారు.ఈసందర్భంగా బుధవారం పట్టణ బలిజసంఘం సభ్యులు ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా బలిజ సంఘం సభ్యులు మాట్లాడారు.పట్టణంలో ప్రముఖులెవరైనా మృతి చెందితే కులమతాలకు అతీతంగా బలిజ సంఘం తరపున శ్రద్ధాంజలి ఘటించి పూలమాల సమర్పించడం సంఘం సాంప్రదాయమన్నారు.ఈకార్యక్రమంలో గౌరవాధ్యక్షులు సుధాకర్,అధ్యక్షులు రూపేష్,నాయకులు చెంచురెడ్డి,కోటేశ్వర్,డాక్టర్ జనార్ధన్,దైవప్రసాద్, పుష్పాల వెంకటేశ్వర్లు, ఎన్జీవో అధ్యక్షులు ఆనందబాబు,పిపిఎస్ అధ్యక్షులు నరసింహులు, రంగాకేఫ్ శివ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన



గూడూరు, పెన్ పవర్, ఫిబ్రవరి,18:
కోట మండలం తిమ్మనాయుడుపాలెం గ్రామంలో బుధవారం ఎం.వి. రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి గ్రామ ప్రజలు విశేషంగా స్పందించారు. శిబిరాన్ని మాజీ ఎంపీపీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నల్లపురెడ్డి వినోద్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.
ముందుగా స్థానిక శిరిడి సాయి మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు, ఆదిలక్ష్మి చిత్రపటాలకు నివాళులర్పించారు.శిబిరంలో కోటకు చెందిన రమేష్ ఐ కేర్ ఆప్టికల్స్ వైద్య నిపుణులు డా. వి. రమేష్ సిబ్బందితో కలిసి 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 30 మందికి శుక్లాలు ఉన్నట్లు గుర్తించి శస్త్రచికిత్స కోసం నెల్లూరులోని వాసన్ ఐ కేర్ కు తరలించినట్లు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ తెలిపారు.శిబిరానికి హాజరైన వారికి ఉచిత కంటి చుక్కలు పంపిణీ చేయగా, అవసరమైన వారికి తక్కువ ధరలో కంటి అద్దాలు అందజేస్తామని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్‌కు జాతీయ సేవారత్న పురస్కారం లభించిన నేపథ్యంలో ఘన సన్మానం నిర్వహించారు.కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, గ్రామ ప్రజలు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు-ఎంపీడీవో లక్ష్మణరావు

గంగవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 18:
రానున్న వేసవికాలం నేపథ్యంలో మండలంలోని ఏ గ్రామంలోనూ మంచినీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో లక్ష్మణరావు ఆదేశించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మణరావు సచివాలయం సిబ్బంది ఇంజనీరింగ్ అధికారులు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని త్రాగునీటి వసతి పై ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా సచివాలయం సిబ్బంది పనిచేయాలన్నారు. సచివాలయాల పరిధిలో చేపడుతున్న పి 4, యు ఎస్ ఎఫ్ ,ఈ కేవైసీ సర్వే సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే నిర్మాణ దశలో ఉన్న పలు ఇంజనీరింగ్ పనులను త్వరితిగతను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు గోపన్న దొర నరసింహారావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్, సచివాలయాల కార్యదర్శి ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు



# పని ఒత్తిడి తగ్గించాలని వీఆర్వోల నిరసన...

## - రేణిగుంట తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన - నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన అసోసియేషన్

రేణిగుంట:ఫిబ్రవరి 18,పెన్ పవర్

తిరుపతి జిల్లా రేణిగుంట తాసిల్దార్ కార్యాలయం వద్ద బుధవారం విఆర్వోలు భారీ నిరసన చేపట్టారు. వీఆర్వోల అసోసియేషన్ పిలుపుమేరకు సభ్యులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పెరిగిన పని ఒత్తిడిని తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు.

**ప్రధాన డిమాండ్లు..**

రీ సర్వే మినహాయింపు ప్రస్తుతం రీ సర్వే విధుల్లో ఉన్న వీఆర్వోలను ఇతర సర్వేల నుండి మినహాయించాలి, గ్రేడ్ 2 వీఆర్వోలకు తాసిల్దారులే డి డి ఓ, డి డి వో లుగా వ్యవహరించాలి, పని నిబంధనలను కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలనీ వీఆర్వోల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ హేమంత్ డిమాండ్ చేశారు.



కార్యక్రమంలో డివిజనల్ అధ్యక్షుడు శంకరయ్య మరియు ఇతర మండల వీఆర్వోలు పాల్గొన్నారు. సమస్యలను ప్రభుత్వం పరిష్కరించుకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

# గరుడ వాహనంపై శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి శ్రీరామచంద్రుని అలంకారంతో



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ 18.

బుచ్చిరెడ్డిపాలెం అర్బన్ ఏరియాలోని రామకృష్ణ నగర్ లో వెలసి ఉన్నటువంటి శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి పదవ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈరోజు గరుడ వాహనంపై శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి శ్రీరామచంద్రుని అలంకారంతో గ్రామంలోని పూర్వ ప్రజలకు దర్శనమిచ్చారు.

# ముసునూరులో పోలీసుల కార్డెన్ సర్చ్

## - 17 బైకులు ఒక ఆటో పట్టివేత

కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ ఫిబ్రవరి 18

నెల్లూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం రాత్రి కావలి ముసునూరు ఒరిస్సా కాలనీ నందు డిఎస్పి శ్రీధర్ కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఇంటింటికి తిరిగి తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని 17 బైకులు, ఒక ఆటోను పట్టుకోవడం జరిగిందని తెలిపారు. అక్కడ ప్రజలకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. గంజాయి మాదకద్రవ్యాలు ఎక్కడైనా ఉన్నట్లయితే సమాచారం తెలపాలని కోరారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు జరిగిన ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని డి.ఎస్.పి శ్రీధర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ రాజేశ్వరరావు, ఎస్సై బాజీ బాబు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాగల్ గిద్ద మండలకేంద్రంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు

,పెన్ పవర్దనాగల్ గిద్ద న్యూస్)

సంగారెడ్డి జిల్లా నాగల్ గిద్ద మండలకేంద్రంలో భారతీయ రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు పండరి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర సాధనలో అహర్నిశల కృషి, ప్రజల కోసం మీరు చేసిన సేవలు చిరస్మరణీయమైనవి

మీ ఆరోగ్యం సంపూర్ణంగా ఉండి, ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకొంటున్నాము అని అన్నారు.

మీ నాయకత్వం ఎప్పటికీ ప్రజలకు మార్గదర్శకంగా నిలవాలి తెలంగాణ ప్రజల హృదయాల్లో మీరు శాశ్వతంగా నిలిచిపోవాలి అన్నారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ ఉపాధ్యక్షులు అంజిరెడ్డి, మండల్ కో ఆప్షన్ మెంబర్ మహ్మద్ షా,

ఉట్ పల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు సంజీవ్ యాదవ్, శేరి ధామర్ గిద్ద గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ పాటిల్,



మావినాలి ఎక్స సర్పంచ్, బీ అర్ ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు విజయ్ కుమార్,ఎనక్ పల్లి పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, గౌడ్ గమా పార్టీ అధ్యక్షులు గుణవంత్ పాటిల్,ఉప సర్పంచ్ పండరి పాటిల్, ఎస్కి సర్పంచ్ లక్ష్మిణ్, రేఖ తండా సర్పంచ్ శంకర్,ఇరక్ పల్లి గ్రామ అధ్యక్షులు షేక్ సద్దామ్, వెంకట్, ఉపసర్పంచ్ ధను పాటిల్, ఉపసర్పంచ్ భీమన్నా,ఉప సర్పంచ్ పండరి పాటిల్,రాము మెంబెర్స్,నాగల్ గిద్ద పండరి రెడ్డి, జానూ, దిగంబార్, శ్రీకాంత్, సునీల్ పాటిల్,మాచంధర్,యాకుబ్ విట్టల్ సాగర్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ మాస ప్రారంభ శుభాకాంక్షలు

## -కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

కావలి ఆర్ సి ఇన్చార్జ్ పెన్ పవర్ ఫిబ్రవరి 18

దివ్య ఖురాన్ అవతరించిన పవిత్ర రంజాన్ మాసం నెలవంక కనిపించడంతో ఆరంభమైన సందర్భంగా కావలి నియోజకవర్గంలోని ముస్లిం సోదర సోదరీమణులు అందరికీ ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. నమాజ్, ఉపవాస దీక్షలు భక్తిశ్రద్ధలతో నెలంతా సాగాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సౌభాగ్యం, సమృద్ధి తీసుకురావాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

# బాపట్ల బీచ్ అభివృద్ధిపై గోవా పర్యటన:

,పెన్ పవర్బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 19:



– బాపట్ల సాగర తీరాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా జిల్లా యంత్రాంగం చర్యలు ప్రారంభించింది. పర్యాటక రంగంలో ముందంజలో ఉన్న గోవా రాష్ట్రంలోని అభివృద్ధి నమూనాలు, నిర్వహణ విధానాలను అధ్యయనం చేయడానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం బుధవారం గోవా పర్యటనకు బయలుదేరింది.ఈ నెల 19 నుంచి 22 వరకు జరగనున్న ఈ పర్యటనలో బృంద సభ్యులు గోవాలోని ప్రముఖ బీచ్‌లు, పర్యాటక ప్రాంతాలను సందర్శించనున్నారు. తీర ప్రాంతాల్లో పరిశుభ్రత నిర్వహణ, పర్యాటకుల భద్రతా చర్యలు, మౌలిక వసతుల అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ విధానాలపై గోవా పర్యాటక శాఖ అధికారులతో సమావేశమై చర్చించనున్నారు.బాపట్ల తీరాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికల రూపకల్పనలో ఈ అధ్యయనం తోడ్పడుతుందని అధికారులు తెలిపారు.ఈ బృందంలో మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి, తహసీల్దార్ కె. గోపికృష్ణ, ఎంపీడీవో ఎం. రాజేష్ బాబు, జిల్లా పర్యాటక అధికారి అలీ అస్గర్ షేక్, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ ప్రాజెక్ట్ మేనేజర్లు శివ శరణ్, సజిత్ షేక్ పాల్గొంటున్నారు. విజయవాడ విమానాశ్రయం నుంచి బయలుదేరిన ఈ బృందం పర్యటన ముగించుకుని ఈ నెల 22న తిరిగి రానుంది.

# ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు

,పెన్ పవర్ములుగు జిల్లా వాజేడు )

వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఈరోజు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేసి కేసిఆర్ ఫోటో కి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు

గొడవర్తి నరసింహమూర్తి మాట్లాడుతూ 2001 వ సంవత్సరంలో పార్టీ పెట్టి తెలంగాణ సాధన కోసం ఉద్యమం చేపట్టి తెలంగాణను సాధించిన నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేసిఆర్ 10 సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రపంచ పటంలోనే నెంబర్ వన్ తెలంగాణగా తీర్చిదిద్దిన నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది మన కేసిఆర్ అని తెలియజేశారు అనంతరం మండల అధ్యక్షులు గంప రాంబాబు మాట్లాడుతూ కెసిఆర్ అంటేనే త్యాగాలు కదా ఆయన త్యాగం చేయని పదవి లేదు అని తెలంగాణ సాధన కోసం డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా, ఎమ్మెల్యే పదవికి రాజీనామా, ఎంపీ పదవికి రాజీనామా మరియు కేంద్రమంత్రి పదవికి తృణపాయంగా రాజీనామా చేసి తెలంగాణ ప్రజల ఆకాంక్ష కొరకు ఐదుసార్లు పదవి త్యాగాలు చేసిన నాయకుడు ఎవరైనా ఉన్నారంటే మన భారతదేశంలో అది కేసిఆర్ ఒక్కరే 5



సార్లు ప్రజల కోసం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పదవి త్యాగం చేసి ఢిల్లీ ప్రభుత్వాన్ని పెద్దలను ఒప్పించి మెప్పించి ఢిల్లీ మెడలు వంచి చావు నోట్లో తల పెట్టి అమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణను సాధించిన ఉద్యమ నాయకుడు అని తెలియజేశారు. అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లి అక్కడున్నటువంటి పేషెంట్లకు పలు రకాల పళ్ళు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి డర్ర దామోదర్, సీనియర్ నాయకులు వేల్పూరి లక్ష్మీనారాయణ గారు, ఉద్యమ నాయకులు చిడెం రవికుమార్, ముడుంబా శ్రీనివాస్, సీనియర్ నాయకులు శాంతమూర్తి యాదవ్, సర్పంచులు పూజారి ఆదిలక్ష్మి, డి రమ్య, సోలం ఓంపతి, మహిళా అధ్యక్షురాలు పెనుమత్స మాధురి, మాజీ మహిళా అధ్యక్షురాలు జానకమ్మ, వి ఆర్ కె పురం ఉపసర్పంచ్ పూనెం రాజేశ్వరి, యువ నాయకులు బట్ట నాగేంద్ర, మాచర్ల నాగేశ్వరరావు, యూత్ అధ్యక్షులు నాని, వేల్పూరి రవి, నామన సాయి, తుమ్మ రామకృష్ణ, జక్కుల సమ్మయ్య, బొల్లె శంకర్రావు,కిరణ్, బొల్లె సిన్ని, కన్నా రెడ్డి, మాంతయ్య తదితరులు పాల్గొన్నారు

# నూతనంగా ఎన్నుకోబడ్డ వార్డు మెంబర్లకు శిక్షణ

,పెన్ పవర్ జోగిపేట)

ఆందోల్ జోగిపేట్ మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో నూతనంగా ఎన్నుకోబడ్డ ఆయా గ్రామ వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించిన ఎంపీడీవో మాట్లాడుతూ ఎన్నికైన వార్డ్ మెంబర్లు మండల పరిషత్ ఆందోల్ కార్యాలయంలో మొదటి రోజు శిక్షణ క్రమం నిర్వహించారు అని శిక్షణ భంగంగా పంచాయతీరాజ్ చట్టం గురించి మరియు వార్డు సభ్యులకు విధులు బాధ్యతలు గురించి అధికారులు వినీత్ సిద్ధమ్మ మల్లేశం సుమన్ శిక్షణ నిర్వహించారు పంచాయతీరాజ్ చట్టం గురించి అవగాహన కరదీపిక ఇతర శిక్షణ సామాగ్రి అందించడం జరిగిందని అన్నారు.

# కేసీఆర్ జన్మదినం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ప్యాడ్, పెన్నులు పంపిణీ చేసిన ఉప సర్పంచ్ భీమన్న

,పెన్ పవర్గిద్ధ న్యూస్ )

నాగల్ గిద్ధ మండల పరిధిలోని ఉట్పల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ కాపీలు, పెన్నులు, స్వీట్ పంపిణి చేసిన గ్రామ ఉపసర్పంచ్ భీమన్నా, నాయకులు జ్ఞానేశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాణిక్ సార్ ఉపాధ్యాయులు సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

01

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

క్లాసిఫైడ్ యాడ్స్

కేవలం

యాడ్ 100/-కే

'ఐదు రోజులకు'

'4 సెం.మీ 4 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి'

93948 55244

షరతులు వర్తిస్తాయి

# ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు

,పెన్ పవర్ రాయికోడ్ 17ఫిబ్రవరి)

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం కేంద్రంలో మంగళవారం నాడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావ్ (కెసిఆర్ ) జన్మదిన వేడుకలు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు చేవెళ్ల విట్టల్, ప్రధాన కార్యదర్శి శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా మండల నాయకులు అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించి కెసిఆర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ పాటిల్,సర్పంచ్ లు బాలమ్మోళ్ల తుకారాం,కాశి బస్వారాజ్ పాటిల్,మునిపల్లి మొగులయ్య,నిరంజన్, నరేష్,యువత అధ్యక్షులు అంజి,బీసీ సెల్ అధ్యక్షులు అంజయ్య,నాయకులు హన్మంత్ రావ్,బాబన్న,రాజు,యాదుల్, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

ములుగు జిల్లా వాజేడు మండలం,పెన్ పవర్

ధర్మవరం గ్రామ పంచాయతీ యూత్ ఆధ్వర్యంలో శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా ఏర్పాటు చేసారు. ఆ సందర్భంగా కేక్ కట్ చేసి కేసీఆర్ ఫోటో కి పాలాభిషేకం చేశారు ముఖ్య అధితులు వాజెడు మండల నాయకులు పాల్గొన్నారుగ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరుకు మళ్ళీ మన కెసిఆర్ సార్ రావాలి మళ్ళీ మన కార్ రావాలి అని ధర్మవరం యూత్ (ప్రజలు) కోరుకుంటున్నారు



# ఏపీలో మరో 9 ఎయిర్ పోర్టులు

**అమరావతి, ఫిబ్రవరి 18, పెన్ పవర్:**
ఏపీ ప్రజలకు శుభవార్త. రాష్ట్రంలో మరిన్ని జిల్లాలకు విమాన కనెక్టివిటీ భవిష్యత్తులో ఏర్పడనుంది. దీని వల్ల రాష్ట్రంలోని ఏ మూలకైనా సులువుగా చేసుకోవచ్చు. అలాగే సరుకు రావాణా కూడా వేగంగా జరుగుతుంది. ఈ మేరకు తొమ్మిది ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్దం చేసింది.ఏపీలోని కూటమి సర్కార్ ప్రజా రవాణా, సరకు రవాణాను రాష్ట్రంలో మెరుగుపర్చేందుకు ప్రయత్నిస్తోంది. ప్రయాణాన్ని వేగవంతం చేయడం, సరుకు రవాణాలో వేగం పెంచేందుకు ప్రణాళికలు రచిస్తోంది. అందులో భాగంగా రాష్ట్రంలో కొత్త ఎయిర్‌పోర్ట్‌ల నిర్మాణానికి శ్రీకారం చుడుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఆరు ఎయిర్‌పోర్ట్‌లు ఉండగా.. ఈ ఏడాదిలో మరో ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తుంది. దీంతో మొత్తం ఏడు ఎయిర్‌పోర్ట్‌లు ఉండనున్నాయి. అయితే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు విమాన కనెక్టివిటీని తెచ్చేందుకు మరో 9 ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి కేంద్ర సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. ఈ మేరకు ప్లాన్లు రూపొందిస్తోంది. ఇందుకోసం రూ.6,417 కోట్లతో ప్రతిపాదనలను సిద్ధం చేసింది.ఏపీలో మరో 9 కొత్త ఎయిర్‌పోర్ట్‌లకు ప్రణాళికలు రూపొందించారు. వీటి కోసం రూ.6,417 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా వేశారు. కేంద్ర ప్రభుత్వంతో భాగస్వామ్యమై వీటిని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించారు. ప్రస్తుతం విశాఖపట్నం, విజయవాడ, రాజమండ్రి, తిరుపతి, కర్నూలు, కడపలో విమానాశ్రయాలు అందుబాటులో ఉండగా.. మరికొద్ది నెలల్లో భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో వీటిని నిర్మించేందుకు ప్లాన్ రూపొందించింది. ఇవి అందుబాటులోకి వస్తే రాష్ట్రంలోని ఎక్కడినుంచి ఎక్కడికైనా వెంటనే చేసుకోవచ్చు. దీని వల్ల సరుకు రవాణా పెరిగే స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

**ఎక్కడెక్కడంటే..?**
నెల్లూరు జిల్లా దగదర్తి దగ్గర ఎయిర్‌పోర్ట్ నిర్మించనున్నారు. ఇందుకోసం రూ.916 కోట్లు అవసరమవుతుందని అంచనా వేశారు. ఇప్పటికే భూసేకరణ పనులు కూడా మొదలయ్యాయి. త్వరలోనే టెండర్లను పిలిచి పనులు ప్రారంభించనున్నారు.-చిత్తూరు జల్లా కుప్పంలో ఎయిర్‌పోర్ట్ కోసం 444 ఎకరాల భూమిని సేకరించనున్నాయి. ఈ విమనాశ్రయం నిర్మాణానికి రూ.1,142 కోట్లు అవసరమవుతాయని-రాజధాని అమరావ తి, శ్రీకాకుళంలో ఎయిర్‌పోర్ట్‌లద

నిర్మాణానికి ప్లాన్ వేశారు. అమరావతి ఎయిర్‌పోర్ట్‌కు రూ.వెయ్యి కోట్లు, శ్రీకాకుళంలో విమానాశ్రయ నిర్మాణానికి రూ.650 కోట్ల వ్యయం అవ్వనుంది.కాకినాడ జిల్లా తుని-అన్నవరం మధ్య, పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లి గూడెం, పల్నాడు జిల్లాలోని నాగార్జున సాగర్, ప్రకాశం జిల్లా ఒంగోలు, అనంతపురం జిల్లాల్లో ఎయిర్‌పోర్టుల నిర్మాణం కోసం డీపీఆర్ రెడీ చేస్తున్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## బెజవాడ కార్పొరేషన్ పై ఆశకిరణ్ గురి

**విజయవాడ, ఫిబ్రవరి 18, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వంగవీటి కుటుంబానికి కాస్త ప్రత్యేక స్థానం ఉంటుంది. దివంగత వంగవీటి రంగా రాజకీయ వారసత్వం పై ఎప్పుడు ఏదో ఒక చర్చ మనం చూస్తూనే ఉంటాం. వంగవీటి రంగా కుమారుడు వంగవీటి రాధా రాజకీయాల్లో ఉన్నప్పటికీ, ఆయన పెద్దగా యాక్టివ్ గా లేరు.. అనే ఆవేదన రంగ అభిమానుల్లో కనపడుతూ ఉంటుంది. ఇక ఇప్పుడు రంగా కుటుంబం నుంచి ఆయన కుమార్తె ఆశ కిరణ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఏ పార్టీలో చేరకపోయినప్పటికీ, ప్రజల్లో ఉంటానంటూ ఆమె చేసిన ప్రకటనలపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరిగింది. ఆమెకు తెలుగుదేశం( పార్టీ లేదా జనసేన పార్టీలు ఆహ్వానం పలుకుతున్నాయని వార్తలు కూడా వచ్చాయి.అయితే ఇప్పుడు మరో వార్త బెజవాడ రాజకీయాల్లో సంచలనంగా మారింది. వంగవీటి ఆశ కిరణ్, విజయవాడ మేయర్ అయ్యే అవకాశాలు ఉండొచ్చు ప్రచారం మొదలైంది. గత కార్పొరేషన్ ఎన్నికల్లో మహిళను అప్పటి వైసిపి ప్రభుత్వం మేయర్ గా ఎంపిక చేసింది. ఇప్పుడు అదే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ, కూటమి కూడా మహిళా నాయకురాలిని మేయర్ గా ఎంపిక చేసే అవకాశం ఉండవచ్చు. త్వరలోనే ఆమె జనసేన లేదా టిడిపిలో జాయిన్ అయ్యే అవకాశం ఉండవచ్చని.. ఈ ఏడాది చివర్లో జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఆమె కార్పొరేటర్ గా నిలబడే అవకాశాలు ఉండవచ్చును అంటూ హడావుడి మొదలైందికాపు సామాజిక వర్గ ఓటు బ్యాంకు చీలకుండా, కూటమి ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటుంది. జనసేన రూపంలో మెజారిటీ కాపు సామాజిక వర్గం కూటమి వైపు ఉండగా.. వంగవీటి కుటుంబం ద్వారా కొంత కాపు సామాజిక వర్గాన్ని తమ వైపుకు తిప్పుకోవాలని వైయస్ జగన్ భావిస్తున్నారు. అందుకే ఇప్పుడు వంగవీటి ఆశా కిరణ్ ద్వారా.. కాపు సామాజిక వర్గంలో చీలిక తీసుకురాకుండా ఉండే దిశగా అడుగులు పడుతున్నాయి. త్వరలోనే వంగవీటి రాధకు ఎమ్మెల్సీ లేదా రాజ్యసభ ఇచ్చే అవకాశం కూడా ఉంది. ఇక ఇదే సమయంలో వంగవీటి రంగా కుమార్తెకు కూడా విజయవాడ మేయర్ పదవిని ఖరారు చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఉండకపోవచ్చు. దీనిపై ఇప్పటికే కూటమి పెద్దలు నిర్ణయం తీసుకున్నట్లుగా కూడా సమాచారం.

## నెయ్యి టెండర్లలలో కొత్త పద్ధతికి శ్రీకారం

**తిరుమల, ఫిబ్రవరి 18,పెన్ పవర్:** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వినియోగించే ఆవు నెయ్యి కొనుగోలు ప్రక్రియలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. లడ్డూ నాణ్యత, స్వచ్ఛత విషయంలో భక్తుల నమ్మకాన్ని నిలబెట్టేలా, పారదర్శకతకు పెద్దపీట వేస్తూ కొత్త విధానాన్ని అమలులోకి తెచ్చింది. ఛైర్మన్ బీఆర్ నాయుడు నేతృత్వంలోని నూతన టీటీడీ బోర్డు ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకుంది.గతంలో, అంటే 2024కు ముందు, శ్రీవారి లడ్డూ ప్రసాదం నాణ్యత, రుచిపై భక్తుల నుంచి కొన్ని విమర్శలు, అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో స్పందించిన టీటీడీ, నెయ్యి కొనుగోలు విధానాన్ని సమూలంగా మార్చాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పలు కఠిన నిబంధనలను ప్రవేశపెట్టింది. నెయ్యి నాణ్యత రవాణా సమయంలో దెబ్బతినకుండా ఉండేందుకు, సేకరణ భౌగోళిక పరిధిని గతంలో ఉన్న 1500 కిలోమీటర్ల నుంచి 800 కిలోమీటర్లకు తగ్గించారు. నెయ్యిని సరఫరా చేసే ట్యాంకర్లకు తప్పనిసరిగా జీపీఎస్ లాక్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి, రవాణాను నిరంతరం పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నారు.నాణ్యత పరీక్షల విషయంలోనూ రాజీపడకుండా కఠిన ప్రమాణాలను నిర్దేశించారు. డైరీల తయారీ సామర్థ్యాన్ని అంచనా వేయడానికి వీ=ా స్కోర్ బోర్డ్ విధానాన్ని, ఖీూ= 2.1.8 నిబంధనలతో పాటు మిల్క్ ఫ్యాట్ ప్యూరిటీ పరీక్షలు (×ూా 17678:2019), సెన్సరీ పారామీటర్స్ (×ూ జశీఎవ: 7770:1975) వంటివి తప్పనిసరి చేశారు.
ఈ సంస్కరణల్లో భాగంగా, 2024-25 సంవత్సరానికి గాను గుత్తాధిపత్యానికి తావివ్వకుండా మొత్తం 65 లక్షల కిలోల నెయ్యి సేకరణకు 7 విడతలుగా టెండర్లను నిర్వహించారు.
ఈ పారదర్శక ప్రక్రియలో 7 ప్రముఖ డైరీ సంస్థలు పాల్గొనగా, వాటికి దక్కిన టెండర్ల వివరాలు ఇలా ఉన్నాయి:
1. నందిని (ఖవీఖీ) - 4 టెండర్లు దక్కించుకుంది
2. మదర్ డైరీ - 2 టెండర్లు దక్కించుకుంది
3. ఇందాపూర్ డైరీ - 2 టెండర్లు దక్కించుకుంది
4. సంగం డైరీ - 1 టెండర్ దక్కించుకుంది
5. ప్రీమియర్ అగ్రి డైరీ - టెండర్ దక్కించుకోలేదు
6. కొల్హాపూర్ డైరీ (గోకుల్) - టెండర్ దక్కించుకోలేదు
7. గోవింద్ మిల్క్ - టెండర్ దక్కించుకోలేదుఈ మార్పుల ద్వారా భక్తులకు అత్యంత స్వచ్ఛమైన, నాణ్యమైన లడ్డూ ప్రసాదాన్ని అందించడమే తమ ప్రథమ కర్తవ్యమని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ద్వారా ఓ అధికారిక పత్రికా ప్రకటనను విడుదల చేశారు.

## వేగంగా కాశీబుగ్గ ఫ్లైఓవర్ పనులు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 18 పెన్ పవర్:** శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో ఫ్లైఓవర్ నిర్మాణ పనులలో వేగం పెరిగింది. కాశీబుగ్గ పైవంతెన పనులను ఏప్రిల్ నెలకల్లా పూర్తిచేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. మంగళవారం రోజున ఫ్లైఓవర్ నిర్మాణ పనులను రామ్మోహన్ నాయుడు పరిశీలించారు. అనంతరం పలాస ఆర్వోబీ పనులు, కేంద్రీయ విద్యాలయం పనుల పురోగతిని రామ్మోహన్ నాయుడు పరిశీలించారు. ఈ వివరాలను ఎక్స్ వేదికగా పంచుకున్నారు.ఏపీలో కొత్త ఫ్లైఓవర్ త్వరలోనే అందుబాటులోకి రానుంది. కాశీబుగ్గ ఫ్లైఓవర్ నిర్మాణాన్ని ఏప్రిల్ నాటికి పూర్తి చేస్తామని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. కాశీబుగ్గ ఫ్లైఓవర్ ఏప్రిల్ నాటికి పూర్తవుతాయని వెల్లడించారు. పలాస రైల్వే పైవంతెన, కేంద్రీయ విద్యాలయం పనులు జరుగుతున్న తీరును రామ్మోహన్ నాయుడు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి రామ్మోహన్ నాయుడు.. కాశీబుగ్గ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ఏళ్లతరబడి సాగుతూ వచ్చాయన్నారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. కేంద్రీయ విద్యాలయంలోనూ వచ్చే ఏడాది నుంచి తాత్కాలికంగా తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.పలాస ప్రజల ఎన్నో ఏళ్ల కల అయిన పలాస ఆర్వోబీ ప్రాజెక్టు వేగంగా రూపుదిద్దుకోవడం ఆనందంగా ఉందని.. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే దీనికి అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చామన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పనులను కూడా తిరిగి ప్రారంభించామని.. భారతీయ రైల్వే, జిల్లా యంత్రాంగం సమన్వయంతో నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని రామ్మోహన్ నాయుడు వివరించారు. ప్రజలకు త్వరగా అందుబాటులోకి రావడానికి పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. పలసా ఆర్వోబీ నిర్మాణం పూర్తి అయితే పలాస పట్టణంలో ట్రాఫిక్ రద్దీ తగ్గి ప్రయాణికులకు సౌకర్యవంతమైన రాకపోకలకు వీలు కలుగుతుందని వివరించారు. పలాసలో ఏర్పాటు చేయనున్న కేంద్రియ విద్యాలయం ద్వారా సాయుధ దళాల సిబ్బంది, కేంద్ర సంస్థల ఉద్యోగుల పిల్లలకు నాణ్యమైన విద్యా అవకాశాలు లభిస్తాయని వివరించారు.మరోవైపు కాశీబుగ్గ లెవల్ క్రాసింగ్ గేటు వద్ద ట్రాఫిక్ సమస్యలు ఎప్పటి నుంచో వేధిస్తున్నాయి. ప్రతి పది అరగంటకూ గేట్లు పడుతూ ఉండటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. దీంతో ఇక్కడ ఫ్లైఓవర్ నిర్మించాలని నిర్ణయించారు. 2009లో ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. అయితే వివిధ కారణాలతో నిర్మాణ పనులకు అంతరాయం కలుగుతూ వచ్చింది. భూసేకరణ, నిర్వాసితులకు పరిహారం వంటి అంశాల కారణంగా నిర్మాణంలో జాప్యం జరుగుతోంది.

## కొడాలి, వల్లభనేని విఃషయంలో కిం కర్తవ్యం





**విజయవాడ, ఫిబ్రవరి 18, పెన్ పవర్:**
రాజకీయాల్లో కొన్ని నియోజకవర్గాలది ప్రత్యేక స్థానం. ముఖ్యంగా ఉమ్మడి కృష్ణాజిల్లాలోని గుడివాడ, గన్నవరం నియోజకవర్గాలు ఎప్పుడు హాట్ గానే ఉంటాయి. దీనికి కారణం అక్కడ వరుసగా కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్ గెలుస్తూ రావడమే. ఇద్దరూ టిడిపి నుంచి తమ ప్రస్థానాన్ని ప్రారంభించిన వారి. అయితే ఉన్నఫలంగా వారిద్దరూ టిడిపి నాయకత్వంతో పాటు చంద్రబాబు తీవ్రంగా వ్యతిరేకించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.. ఇద్దరూ ఫైర్ బ్రాండ్లే. చంద్రబాబుతో పాటు లోకేష్ పై వ్యక్తిగత విమర్శలు చేస్తూ రాష్ట్రంలోనే గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే ఇప్పుడు కూటమి అధికారంలోకి రావడంతో ఒకరు జైలుకు వెళ్లి అనారోగ్యానికి గురయ్యారు. మరొకరు వెళ్లకుండానే ఆరోగ్యపరమైన సమస్యలను ఎదుర్కొన్నారు. అయితే ఆ ఇద్దరూ యాక్టివ్ కాకపోవడంతో ఏం చేయాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పాలు పోవడం లేదు.కొడాలి నాని 2004 నుంచి 2019 వరకు వరుసగా నాలుగు సార్లు గుడివాడ నుంచి గెలిచారు. రెండుసార్లు టిడిపి నుంచి ప్రాతినిధ్యం వహించారు. మరో రెండు సార్లు వైసీపీ తరఫున గెలిచారు. జగన్మోహన్ రెడ్డి ఆయనకు మంత్రిగా అవకాశం ఇచ్చారు. అయితే వ్యక్తిగత దూకుడుతో వివాదాస్పద ముద్ర తెచ్చుకున్నారు కొడాలి నాని. 2024 ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత నియోజకవర్గానికి దూరమయ్యారు. అలా అనారోగ్యం బారిన పడ్డారు. అయితే ఇంతవరకు గుడివాడ నియోజకవర్గంలో యాక్టివ్ కాలేదు. అలాగని ప్రత్యామ్నాయ నేతను జగన్మోహన్ రెడ్డి నియమించలేదు. కొడాలి నాని విషయంలో వేరే ఆలోచన చేస్తే చెడ్డ పేరు రావడం ఖాయం. అందుకే కొడాలి నాని కోసం జగన్ సైతం ఎదురుచూస్తున్నట్లు అర్థమవుతోంది.మరోవైపు అనూహ్యంగా ఎమ్మెల్యేగా గెలిచారు వల్లభనేని వంశీ మోహన్. 2009 ఎన్నికల్లో విజయవాడ పార్లమెంట్ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2014లో మాత్రం గన్నవరం నుంచి పోటీ చేసి గెలిచారు అసెంబ్లీకి. ఐదేళ్లపాటు చంద్రబాబు నాయకత్వం పట్ల విధేయత గా ఉండేవారు. 2019లో రెండోసారి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించారు. అది మొదలు చంద్రబాబుతో పాటు లోకేష్ ను టార్గెట్ చేసుకున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కేసుల్లో చిక్కుకున్నారు. చాలా రోజులపాటు జైల్లో రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు. ఈ క్రమంలో ఆయన అనారోగ్యానికి గురయ్యారు. ఇప్పటికీ వంశి నియోజకవర్గంలో యాక్టివ్ కాలేదు. అలాగని ప్రత్యామ్నాయ నేతకు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించలేదు జగన్మోహన్ రెడ్డి.అయితే ఈ రెండు చోట్ల టిడిపి కూటమి పట్టు బిగిస్తోంది. రెండు చోట్ల టిడిపికి బలమైన ఎమ్మెల్యేలు ఉన్నారు. దూకుడు ప్రదర్శిస్తున్నారు. వీరి పనితీరు బాగున్నట్లు కూడా నివేదికలు వస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో మరోసారి వీరిద్దరే పోటీ చేయనున్నారు. అందుకే ఈ రెండు నియోజకవర్గాల విషయంలో జగన్మోహన్ రెడ్డి మల్ల గుల్లాలు పడుతున్నారు. వారిని తప్పిస్తే చెడ్డ పేరు వస్తుంది. అలాగని వారు యాక్టివ్ కావడం లేదు. ఈ విషయంలో ఏం చేయాలో జగన్మోహన్ రెడ్డికి పాలు పోవడం లేదని వైసీపీలో ప్రచారం నడుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

## రాజోలులో రగులుతున్న జ్వాల

**కాకినాడ ఫిబ్రవరి 18, పెన్ పవర్:**
అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో రాజోలు అనగానే ఓ ప్రత్యేకత ఉంటుంది. జనసేన పార్టీ నుంచి వరుసగా రెండు సార్లు ఎమ్మెల్యే గెలిచిన నియోజకవర్గం అది. అదికూడా జనసేన పార్టీకి మొట్టమొదటి ఎమ్మెల్యేను గెలిపించి శుభారంభం ఇచ్చిన నియోజకవర్గం. ఈ నియోజకవర్గం అందుకే అంత ప్రత్యేకం. ఇదే విషయాన్ని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కూడా చాలా సందర్భాల్లో ప్రస్తావించారు. రాజోలు ఒక చిరుదివ్వె లాంటిదని కూడా ఆయన ఎంతో సంతృప్తిని వ్యక్తం చేశారు. అయితే ఈ నియోజకవర్గంలో మాత్రం జనసేన ఎమ్మెల్యే పనితీరుపై ఆ పార్టీలోనే అసంతృప్తి జ్వాలలు రేగుతోన్నాయా అన్న ప్రశ్నకు అవుననే సమాధానం ఆపార్టీ నాయకుల నుంచే వినిపిస్తోంది. ఇదిలా ఉంటే ఇదే నియోజకవర్గంలో టీడీపీ తన ఉనికిని కాపాడుకునేందుకు కూడా భారీ స్థాయిలో ప్రయత్నిస్తోంది. మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు కుమార్తె గొల్లపల్లి అమూల్యను టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్‌గా నియమించింది. దీంతో రాజోలులో టీడీపీలో కొత్త జోష్ నెలకొంది. కూటమి ప్రభుత్వంలో ఏ కార్యక్రమానికైనా టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులకు సమాచారం ఇవ్వాల్సిన పరిస్థితి ఉంటుంది. అయితే రాజోలు నియోజకవర్గంలో మాత్రం టీడీపీ ఇంచార్జ్‌గా ఉన్న అమూల్యకు చాలా ప్రభుత్వ కార్యక్రమాలకు అసలు సమాచారం ఇవ్వడం లేదన్నది ఆమె తన అనుచరుల వద్ద వాపోతున్నారట. ఇదే విషయాన్ని పార్టీ అధిష్టానానికి కూడా తెలిపినట్లు తెలుస్తోంది. నియోకవర్గాల్లో పలు నామినేటెడ్ పోస్టుల విషయంలోనూ కూడా కనీస సమాచారం ఇవ్వకుండా తనకు నచ్చిన వారినే నియమించుకుంటున్నారని, వారి పార్టీ వరకు పరవాలేదు కానీ టీడీపీ నుంచి నియమించిన వారి విషయంలో కూడా తన వ్యతిరేకులకు కట్టబెట్టి తనకు వ్యతిరేక వర్గాన్ని పెంచి పోషిస్తున్నారని అమూల్య వాదనగా తెలుస్తోంది. ఉదాహరణకు ఇటీవలే ఇచ్చిన అంతర్వేది ఆలయ కమిటీ ఛైర్మన్ విషయంలోనూ ఇదే జరిగిందన్నది అమూల్య వర్గీయుల వాదనగా వినిపిస్తోంది.

అంతర్వేది లక్ష్మి నరసింహస్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ పదవిని టీడీపీ నేతకే ఇచ్చామని ఎమ్మెల్యే దేవవరప్రసాదరావు చెబుతున్నా ఈ సమాచారం తనకు చెప్పలేదని, తాను ప్రతిపాదించిన పేరు వేరే నాయకుడిది కాగా వారికి అనుకూలమైన వారికే పదవి కట్టబెట్టారన్నది అమూల్య మాటగా చెబుతున్నారు ఆమె అనుచరులు. ఇదే కాకుండా నియోజకవర్గంలో నియమించిన పలు నామినేటెడ్ పోస్టుల్లో టీడీపీకి ఇవ్వాల్సిన పదవుల్లో కూడా తన జోక్యం లేకుండా చేస్తున్నారని, నియోజకవర్గంలో అసలు ఒక ఇంచార్జ్ ఉన్నారన్న విషయాన్ని కూడా ఎమ్మెల్యే పట్టించుకోవడంలేదని అమూల్య బాధపడుతున్నట్టు తెలుస్తోంది.ప్రస్తుత పరిస్థితుల్లో జనసేన పార్టీ ప్రాతినిధ్యం వహిస్తోన్న నియోజకవర్గాల్లో టీడీపీ అధిష్టానం కూడా జోక్యం చేసుకుంటున్న సందర్భాలు చాలా తక్కవనే చెబుతున్నారు విశ్లేషకులు. ఇదే విషయం రాజోలు నియోజకవర్గంలో కూడా వర్తిస్తుందంటున్నారు. అందులోనూ జనసేన అధినేతకు రాజోలు నియోజకవర్గం అంటే మరింత ప్రత్యేకం కాగా ఇక్కడ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తోన్న దేవ వరప్రసాదరావు మాజీ ఐఏఎస్ అధికారి కావడం, ఆయనకు అధినేతతో అత్యంత సాన్నిహిత్యం ఉండడం ఆయన మాటే వేదం అవుతుందంటున్నారు. ఈ పరిస్థితుల్లో అంతర్గతంగా జనసేన, టీడీపీ నేతల మధ్య అసంతృప్తి పరిస్థితులున్నా కూడా అవేమీ ఇరు పార్టీ నాయకత్వాలు పట్టించుకునే పరిస్థితి ఉండదని, లైట్ తీసుకుంటున్నాయంటున్నారు.ఇదిలా ఉంటే జనసేన పార్టీలోనే ఎమ్మెల్యేపై అసంతృప్తి జ్వాలలు కనిపిస్తున్నాయి.

నియోజకవర్గంలో ఇప్పటికే రెండు వర్గాలుగా అంతర్గత యుద్ధాలే జరుగుతున్నాయి.. అవి ఎంతలా అంటే సోషల్ మీడియా వేదికగా కూడా ఒకరిపై మరొకరు దుమ్మెత్తిపోసుకునేంత స్థాయిలో అంతర్గత విభేధాలు భగ్గుమంటుండగా కొందరైతే బాహాటంగా ఎమ్మెల్యే పనితీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. దీనికి తోడు ఇటీవల కాలంలో వైసీపీకకు చెందిన కొందరు జనసేన పార్టీలో దూరి ఎమ్మెల్యే అనుచరులుగా చక్రం తిప్పడం ముందు నుంచి పార్టీ జెండా మోసిన నాయకులు, కార్యకర్తలకు అసలు మింగుడు పడని అంశంగా మారింది. దీంతో ఎమ్మెల్యే తీరుపై కూడా కొందరు అధిష్టానానికి ఇప్పటికే ఫిర్యాదులు చేసినట్లు తెలుస్తోంది. జనసేన పార్టీలో అంతర్గత పోరు విషయం ఇలా ఉంటే ఇక టీడీపీలో కూడా రెండు వర్గాలుగా మాటల యుద్ధం సాగుతోంది. ఇంచార్జ్ అమూల్యపై బాహాటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు ఆ పార్టీలోనే కొందరు నేతలు. అమూల్య ఒంటెద్దు పోకడలతో కొందరిని మాత్రమే వెంటేసుకుని వెళు తున్నారని ఆరోపిస్తున్నారు. మొత్తం మీద రాజోలు నియోజకవర్గంలో అటు జనసేన, ఇటు టీడీపీలో అంతర్గత కోల్డ్ వార్ అయితే జరుగుతోందంటున్నారు.

## 26న మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికలు

**ఏలూరు, ఫిబ్రవరి 18, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు, ఏలూరు నగరపాలక సంస్థల్లో ఖాళీగా ఉన్న మేయర్, డిప్యూటీ మేయర్ పదవుల భర్తీకి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 26వ తేదీన ఈ కీలక స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఈ మేరకు ఏపీ ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా పారదర్శకతను పాటించాలని, సంబంధిత పాలకవర్గ సభ్యులకు, ఎక్స్ అఫీషియో సభ్యులకు ఈ నెల 20వ తేదీలోగా సమాచారం అందజేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ ప్రక్రియకు సంబంధించి నెల్లూరు, ఏలూరు జిల్లాల కలెక్టర్లకు, ఆయా నగరపాలక సంస్థల కమిషనర్లకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇప్పటికే స్పష్టమైన మార్గదర్శకాలను పంపిందినిర్ణీత షెడ్యూల్ ప్రకారం, ఈ నెల 26వ తేదీ ఉదయం 11 గంటలకు కౌన్సిల్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఒకవేళ అనివార్య కారణాల వల్ల లేదా ఏవైనా ఇతర ఇబ్బందుల వల్ల ఆ రోజు సమావేశం నిర్వహించలేని పరిస్థితి తలెత్తితే, మరుసటి రోజు అంటే 27వ తేదీన తప్పనిసరిగా సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాల్లో పేర్కొన్నారుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారుకు సంబంధించి ఒక కీలక నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ల అమలును సుసాధ్యం చేసేలా, బీసీల జనాభాపై లోతైన అధ్యయనం చేయడానికి ఒక డెడికేటెడ్ కమిషన్‌ను ప్రభుత్వం నియమించనుంది. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు నేడు లేదా రేపు వెలువడే అవకాశం ఉంది. ఈ మేరకు ఏకసభ్య కమిషన్‌ను నియమించే ప్రతిపాదనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే ఆమోదముద్ర వేశారు.రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాను ఈ డెడికేటెడ్ కమిషన్‌గా నియమించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. రిజర్వేషన్ల ఖరారుకు అవసరమైన అధ్యయనాన్ని పూర్తి చేయడానికి ప్రభుత్వం ఈ కమిషన్‌కు 30 నుంచి 45 రోజుల గడువును ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా బీసీల వెనుకబాటుతనాన్ని ఈ కమిషన్ క్షుణ్ణంగా పరిశీలించనుంది. ఈ అధ్యయనం కోసం ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా స్వర్ణ గ్రామ మరియు స్వర్ణ వార్డు సచివాలయాల సిబ్బంది నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే (యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే) డేటాను కమిషన్ ప్రామాణికంగా తీసుకోనుంది. ఈ సర్వే ద్వారా సేకరించిన గణాంకాలను విశ్లేషించి, రిజర్వేషన్ల అమలుపై కమిషన్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది

పెన్ పవర్

గురువారం 19 ఫిబ్రవరి 2026

## జైషా.. నఖ్వీ కాదు.. భారత్, పాక్ మ్యాచ్ జరగడానికి
# చక్రం తిప్పిన అసలు హీరో ఎవరంటే..?




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇస్లామాబాద్: టీ20 వరల్డ్ కప్ 2026లో ఇండియా, పాకిస్తాన్ మ్యాచ్ విజయవంతంగా ముగిసింది. 2026, ఫిబ్రవరి 15న కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో జరిగిన ఈ హై ఓల్టేజ్ మ్యాచులో ఆల్ రౌండ్ షోతో అదరగొట్టిన భారత్ 61 పరుగుల తేడాతో దాయాది దేశాన్ని చిత్తుచేసింది. అయితే.. ఈ మ్యాచుకు ముందు ఎన్ని నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయో అందరికీ తెలిసిందే. వరల్డ్ కప్ నుంచి బంగ్లాదేశ్?ను ఐసీసీ భర్తరఫ్ చేయడం.. బంగ్లాకు మద్దతుగా ఇండియా మ్యాచును బాయ్ కాట్ చేస్తున్నట్లు పాకిస్తాన్ ప్రకటించడం.. దీంతో ఇండియా, పాక్ మ్యాచ్ జరుగుతుందా లేదా అని అభిమానుల్లో టెన్షన్.

ఈ క్రమంలో రంగంలోకి దిగిన ఐసీసీ పాకిస్తాన్?తో చర్చలు జరిపి ఎట్టకేలకు ఇండియా, పాక్ మ్యాచ్ యధావిధిగా జరిగేలా చూసింది. బాయ్ కాట్ విషయంలో పాక్ యూటర్న్ తీసుకుని ఈ మ్యాచ్ సక్సెస్ ఫుల్?గా జరగడంలో ఐసీసీ చైర్మన్ జై షా కీ రోల్ ప్లే చేసినట్లు ఊహాగానాలు వినిపించాయి. కానీ చిరకాల ప్రత్యర్థుల మధ్య మ్యాచ్ షెడ్యూల్ ప్రకారం జరిగేలా చక్రం తిప్పింది ఐసీసీ, ఐసీసీ చైర్మన్ జై షా కాదంట. శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిస్సాయకే ఈ హై ఓల్టేజ్ మ్యాచ్ జరగడం చక్రం తిప్పిన అసలైన హీరో అంట. ఈ విషయాన్ని స్వయంగా పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ వెల్లడించాడు.శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిస్నాయకే సకాలంలో జోక్యం చేసుకుని టీ20 వరల్డ్ కప్?లో భారత్, పాక్ మ్యాచ్ జరిగేలా కృషి చేశారని నఖ్వీ పేర్కొన్నారు. ఇండియా, పాక్ మ్యాచ్ విజయవంతంగా జరగడంలో కృషి చేసినందుకు దిస్నాయకేకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నాడు. దిస్నాయకే తమ రాష్ట్రపతి, ప్రధానికి ఫోన్ చేసి ఇండియా, పాక్ మ్యాచ్ నిర్వహణకు ఒప్పించారని తెలిపారు. దిస్నాయకే కాల్ చేసిన వెంటనే ఇండియాతో మ్యాచ్ ఆడేందుకు ప్రభుత్వం తమకు అనుమతి ఇచ్చిందని నఖ్వీ వెల్లడించారు. సకాలంలో జోక్యం చేసుకుని 2 బిలియన్ల మంది ప్రజలకు వినోదం అందించిన అసలైన హీరో దిస్నాయకే అని నఖ్వీ కొనియాడారు. భద్రతా పరమైన కారణాలతో టీ20 వరల్డ్ కప్?లో ఇండియాలో పర్యటించేందుకు బంగ్లాదేశ్ నిరాకరించింది. తమ మ్యాచులను ఇండియా బయట నిర్వహించాలని బంగ్లా ఐసీసీని కోరింది. కానీ ముందుగానే షెడ్యూల్ ఖరారు కావడంతో బంగ్లా అభ్యర్థనను ఐసీసీ తిరస్కరించింది. మెగా టోర్నీ నుంచి బంగ్లాదేశ్?ను భర్తరఫ్ చేసి స్కాట్లాండ్?కు అవకాశం ఇచ్చింది.

బంగ్లాదేశ్?ను భర్తరఫ్ చేయడంతో ఆ జట్టుకు మద్దతుగా టీ20 వరల్డ్ కప్?లో ఇండియాతో మ్యాచ్?ను బాయ్ కాట్ చేయాలని పాక్ నిర్ణయించుకుంది. ఇండియా, పాక్ మ్యాచ్ రద్దు అయితే భారీగా ఆర్థిక నష్టం వచ్చే అవకాశం ఉండటంతో ఐసీసీ రంగంలోకి దిగి చర్చలు జరిపింధి. 2026 టీ20 వరల్డ్ కప్?కు ఇండియాతో పాటు అతిథ్యమిస్తోన్న శ్రీలంక కూడా పాకిస్తాన్?తో సంప్రదింపులు జరిపింది.

శ్రీలంకలోని కొలంబోలో జరగనున్న ఇండియా, పాక్ మ్యాచ్ రద్దు అయితే తమకు తీవ్రమైన ఆర్థిక నష్టం వాటిల్లుతోందని.. ఈ మేరకు శ్రీలంక ప్రెసిడెంట్ దిస్నాయకే పాక్ ప్రభుత్వానికి లేఖ రాశారు. ఐసీసీ, శ్రీలంక బోర్డు చర్చలతో దిగొచ్చిన పాక్ బాయ్ కాట్ విషయంలో యూటర్న్ తీసుకుని ఇండియాతో మ్యాచ్ ఆడేందుకు అంగీకరించింది.

# శివమ్ దూబే దంచుడు... భారత్ భారీ స్కోరు

- టీ20 వరల్డ్ కప్‌లో శివమ్ దూబే విధ్వంసక బ్యాటింగ్
- కేవలం 31 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్లతో 66 పరుగులు
- ఆరంభంలో తడబడ్డా.. భారత్ భారీ స్కోరు నమోదు
- సూర్యకుమార్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా కీలక పరుగులు
- నెదర్లాండ్స్ ముందు 194 పరుగుల టార్గెట్



టీ20 వరల్డ్ కప్‌లో భాగంగా నెదర్లాండ్స్‌తో జరుగుతున్న గ్రూప్-ఏ చివరి లీగ్ మ్యాచ్‌లో భారత బ్యాటర్ శివమ్ దూబే విధ్వంసకర ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. కేవలం 31 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సర్లతో 66 పరుగులు చేసి జట్టు భారీ స్కోరు చేయడంలో కీలక పాత్ర పోషించాడు. దూబే మెరుపులతో టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 193 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది.అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ అభిషేక్ శర్మ (0) డకౌట్‌గా వెనుదిరిగాడు. మరో ఓపెనర్ ఇషాన్ కిషన్ (18) వేగంగా ఆడినా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన తిలక్ వర్మ (31), కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (34) ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. వీరిద్దరూ నిలకడగా ఆడి వికెట్ల పతనాన్ని అడ్డుకున్నారు.అనంతరం క్రీజులోకి వచ్చిన శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా (30)తో కలిసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ముఖ్యంగా దూబే తనదైన శైలిలో భారీ షాట్లతో నెదర్లాండ్స్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. హార్దిక్ కూడా మూడు సిక్సర్లతో రాణించాడు. ఆఖర్లో రింకూ సింగ్ (6 నాటౌట్) కూడా ఓ సిక్సర్ బాదడంతో భారత్ భారీ స్కోరు అందుకుంది. నెదర్లాండ్స్ బౌలర్లలో లోగాన్ వాన్ బీక్ 3 వికెట్లు, ఆర్యన్ దత్ 2 వికెట్లు తీశారు.

## టీ20 ర్యాంకింగ్స్... నెంబర్ వన్ పీఠం అభిషేక్ దే.. టాప్-10లోకి ఎంటరైన ఇషాన్ కిషన్

- టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అభిషేక్ శర్మ అగ్రస్థానం పదిలం
- భారీగా ఎగబాకి టాప్ 10లోకి దూసుకొచ్చిన ఇషాన్ కిషన్
- ఆల్ రౌండర్ల జాబితాలో సైమ్ అయూబ్ నంబర్ 1
- బౌలింగ్‌లో రెండో స్థానానికి ఎగబాకిన రషీద్ ఖాన్



**హైదరాబాద్ పెన్ పవర్:** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తాజాగా విడుదల చేసిన టీ20 ప్లేయర్ ర్యాంకింగ్స్‌లో భారత ఓపెనర్ అభిషేక్ శర్మ తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న టీ20 ప్రపంచకప్‌లో అతను పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నప్పటికీ, బ్యాటింగ్ జాబితాలో నంబర్ వన్ ర్యాంక్‌ను కాపాడుకోవడం విశేషం. మరోవైపు, విధ్వంసక వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ మరిన్ని స్థానాలు ఎగబాకి టాప్-10లోకి ప్రవేశించాడు.టీ20 ప్రపంచకప్‌లో భాగంగా అమెరికా, పాకిస్థాన్‌లపై డకౌట్ అయిన అభిషేక్ ఫామ్ గురించి ఆందోళనలు వ్యక్తమయ్యాయి. అయినప్పటికీ, అతను బ్యాటింగ్ శిఖరాగ్రాన తన ఆధిక్యాన్ని కొనసాగించాడు. ఇక, ప్రపంచకప్‌లో వరుసగా రెండో హాఫ్ సెంచరీ నమోదు చేసిన ఇషాన్ కిషన్ ఏకంగా 17 స్థానాలు మెరుగుపరుచుకుని 8వ ర్యాంకును దక్కించుకున్నాడు. కేవలం 40 బంతుల్లో 77 పరుగులు చేసి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు గెలుచుకోవడం అతనికి కలిసొచ్చింది. శ్రీలంక ఆటగాడు పతుమ్ నిస్సంక మూడో స్థానానికి చేరుకున్నాడు.ఆల్ రౌండర్ల జాబితాలో పాకిస్థాన్‌కు చెందిన సైమ్ అయూబ్ అగ్రస్థానానికి చేరుకున్నాడు. భారత్‌పై మూడు వికెట్ల ప్రదర్శనతో, జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజాను వెనక్కి నెట్టి నంబర్ వన్ అయ్యాడు.బౌలర్ల ర్యాంకింగ్స్‌లో ఆఫ్ఘనిస్థాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ ఒక స్థానం ఎగబాకి రెండో ర్యాంకుకు చేరుకున్నాడు. దీంతో అగ్రస్థానంలో ఉన్న భారత బౌలర్ వరుణ్ చక్రవర్తికి అతను మరింత చేరువయ్యాడు. భారత బౌలర్లు అక్షర్ పటేల్ (14వ ర్యాంక్), జస్ప్రీత్ బుమ్రా (15వ ర్యాంక్) కూడా తమ స్థానాలను మెరుగుపరుచుకున్నారు.

# మరీ ఇంత గ్యాప్ అంటే ఎలా కార్తికేయ?



యాషికా అన్నంద్ బోల్డ్ గాంభీర్యంతో ఫ్రేమ్‌ని నిప్పులు చెరిగారు

సినీ ఇండస్ట్రీలో సక్సెస్ కు టాలెంట్ ఎంత అవసరమో.. వరుస సినిమాలతో సందడి చేస్తుండడం కూడా అంతే అవసరం. ఒక సినిమా తర్వాత మరొక మూవీకి మధ్య కాస్త బ్రేక్ ఉండడం అన్ని విధాలుగా మంచిదే కానీ.. ఆ గ్యాప్ మరీ ఎక్కువైతే మాత్రం ప్రేక్షకుల్లో ఐడెంటిటీ తగ్గిపోవడం ఖాయం. ఇప్పుడు ఇదే పరిస్థితి యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో కార్తికేయ గుమ్మకొండ విషయంలో కనిపిస్తోంది.కార్తికేయ అంటే వెంటనే అందరికీ గుర్తు రాకపోయినా.. ఆర్ఎక్స్ 100 మూవీ హీరో అంటే మాత్రం టక్కున గుర్తుకొస్తారు. దర్శకుడు అజయ్ భూపతి తెరకెక్కించిన ఆ సినిమా అప్పట్లో సంచలన విజయం సాధించింది. ఆ చిత్రంతో కార్తికేయకు మంచి గుర్తింపు వచ్చింది. యూత్ లో ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ కూడా క్రియేట్ అయింది. అదే సమయంలో అప్ కమింగ్ మూవీలపై అందరి దృష్టి పడింది.ఆ తర్వాత బెదురు లంక వంటి పలు తెలుగు చిత్రాల్లో హీరోగా నటించి తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు కార్తికేయ. కథకు ప్రాధాన్యం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ ప్రయోగాలు చేశారు. హీరోగా మాత్రమే కాకుండా విలన్ గా కూడా నటించగల టాలెంట్ ఉన్న నటుడిగా పేరు తెచ్చుకున్నారు. అందుకు ఎగ్జాంపుల్ గా కోలీవుడ్ స్టార్ అజిత్ కుమార్ నటించిన వాలిమై సినిమాలో విలన్ పాత్రలో మెప్పించారు. ఆ పాత్ర ఆయనకు తమిళ ప్రేక్షకుల్లో గుర్తింపు తీసుకొచ్చింది.అయితే గత కొంతకాలంగా కార్తికేయ నుంచి కొత్త ప్రాజెక్టుల అనౌన్స్మెంట్లు లేకపోవడం అభిమానులను నిరాశపరుస్తుంది. 2024లో వచ్చిన భజే వాయు వేగం మూవీ తర్వాత ఆయన నుంచి మరో సినిమా గురించి క్లారిటీ రాలేదు. ఆ సినిమా కూడా పెద్దగా ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోకపోవడంతో ఆయన అప్ కమింగ్ ప్రాజెక్టులపై చర్చలు జరుగుతున్నాయి.ఇండస్ట్రీలో వినిపిస్తున్న టాక్ ప్రకారం, కార్తికేయ తన తదుపరి సినిమా షూటింగ్ ను పూర్తి చేసి టీజర్ తో సడెన్ గా సర్ప్రైజ్ ఇవ్వాలని ప్లాన్ చేస్తున్నారట. భజే వాయు వేగం విషయంలో కూడా ఇదే ప్లాన్ ఫాలో అయ్యారని చెబుతున్నారు. అయితే ఆ విషయం ఎంతవరకు నిజమో క్లారిటీ లేదు. కానీ ఇలాంటి ప్లాన్లు ఎప్పుడూ వర్కౌట్ అవుతాయనే గ్యారెంటీ లేదు.ప్రస్తుత రోజుల్లో ప్రేక్షకులు సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు అప్డేట్స్ కోరుకుంటున్నారు. కనీస సమాచారం లేకుండా హీరో పూర్తిగా కనిపించకుండా ఉంటే, ఆసక్తి తగ్గిపోవడం సహజం. దీంతో స్టార్ ఇమేజ్ దెబ్బతినే ప్రమాదం ఉంది. ఏదేమైనా కార్తికేయ వంటి టాలెంటెడ్ నటుడు కెరీర్ లో ఇలాంటి పెద్ద గ్యాప్ తీసుకోవడం రిస్క్ అనే చెప్పాలి. సరైన కథ, ప్లాన్ తో ప్రేక్షకుల ముందుకు వస్తేనే ఆయన మళ్లీ ఫామ్ లోకి రావచ్చు. ఇకపై కార్తికేయ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో వేచి చూడాలి.



పాలక్ తివారీ ఎత్నిక్ గాంభీర్యంతో మెరిసి పోయాడు



Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At Shop No: 9, Bunny Xerox, Rtc Comlex, Kavali, Nellore Dist, Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2835" e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965